10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# ఆదమరిస్తే అంతే సంగతులు

**వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 4**


అయ్యవారిపల్లి గ్రామంలో ప్రధాన సెంటర్లో మాలకొండకు వెళ్లే మలుపు వద్ద చిల్ల చెట్లు ప్రమాదకరం గా ఉన్నాయి . వాహణ దారులు ఆదమరిస్తే మాత్రం ఇంక అంతే సంగతులు. రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చిల్ల చెట్లు రోడ్డు మీదకు సగం పైగా వచ్చేశాయి . నిత్యం రద్దీగా ఉండే రోడ్డు కావడం వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని బయపడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు కనబడటం లేదు. దీంతో యాక్సిడెంట్లు అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ఇక్కడ కార్లు, బస్సులు , సైతం మురికి కాలువలో ఇరుక్కుని ప్రమాదాలు



చోటుచేసుకున్నాయి. పక్కన ఉండేది రోడ్డో లేక కాలువ అనేది తెలియడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మీదకు వచ్చిన చెట్లు తొలగించాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు.

# తేలు విషం.. లీటరు 84 కోట్లు !!

## ప్రపంచంలోనే అత్యంత విలువైనది -కేన్సర్ చికిత్సలో వినియోగం







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల నవంబర్ 4**

తేలు అంటే తెలియని వారు చూడని వారు ఎవరూ ఉండరు. చిన్నప్పటి పాఠ్యపుస్తకాలలో తేలు గురించి గోడమీద బొమ్మ... గొలుసుల బొమ్మ ... వచ్చిపోయే వారికి వడ్డించే బొమ్మ... అని చెబుతూ ఉండేవారు. విషపూరితమైన ప్రాణులలో తేళ్లు, జెర్రిలు, పాములు ముఖ్యమైనవి. ఈ ప్రాణుల విషం కొన్ని సందర్భాలలో ప్రాణం కూడా తీస్తుంది. అయితే ఆధునిక కాలంలో ప్రాణాలు పోస్తోంది కూడా. వినటానికి ఆశ్చర్యం గా ఉంది కదూ. నిజమే నండి.. పాము విషం నుండి పాము కాటుకు, తేలు విషం నుండి మెదడులోని క్యాన్సర్ చికిత్సకు మందులు కూడా తయారు చేస్తున్నారు. ప్లాటినం, బంగారం, లకంటే తేలు విషం ఎంతో విలువైనది. ఒక లీటర్ తేలు విషం 80 నుంచి 84 కోట్లు వరకు ధర పలుకుతోంది. తేళ్ళ గురించి మరిన్ని విషయాలు తెలుసుకుంటే.... తేలు "ఆర్నాకిడ్" తరగతిలో "స్కార్పియానిడా "వర్గానికి చెందినది. ప్రపంచ వ్యాప్తంగా తేళ్లలో సుమారు 650 రకాలు ఉన్నాయి. భారత్ లో 86 రకాలు ఉన్నాయి. తేలు విషం పలు రోగాల నివారణకు పనిచేస్తుందని అమెరికాలోని "బేలార్ కాలేజీ ఆఫ్ మెడిసిన్ "నిర్వహించిన పరిశోధనలో వెల్లడి అయ్యింది.

**తేళ్ళ నుండి విషం సేకరణ ఇలా....:** తేళ్ల విషానికి ఉండే ప్రాధాన్యతను తెలుసుకున్న టర్కీకి చెందిన "మేటిన్ ఓర్లీనర్ "అనే వ్యక్తి తేళ్ల ఫారాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పద్దతిలో తేళ్లను పెంచుతున్నాడు. ప్రస్తుతానికి అతని వద్ద 20 లక్షల తేళ్లు ఉన్నాయి. వాటి నుండి లో ఉండే విషాన్ని సేకరించి విక్రయిస్తున్నాడు. సాధారణంగా తేళ్ల నుండి విషం సేకరించేందుకు వాటికి స్వల్ప మొత్తంలో విద్యుత్ షాక్ ఇచ్చి ప్రత్యేకంగా తయారు చేసిన పరికరంతో తేలు విష గ్రంధులను నొక్కి జాగ్రత్తగా విషం తీస్తారు. ఒక తేలు నుండి ఒకసారి 2 మిల్లీగ్రాములు విషం మాత్రమే వస్తుంది. ఒక గ్రాము విషం కావాలంటే రోజుకు 300 నుండి 400 తేళ్ల నుండి విషం తీయాలి. అయితే ఒక లీటరు విషం కావాలంటే సుమారు పది లక్షల తేళ్ల నుండి విషాన్ని సేకరించాలి. లీటరు ధర రూ.80 నుండి 84 కోట్ల ధర పలుకుతోంది.

**తేళ్ల పునరుత్పత్తి లో తల్లి తేలుకు ప్రాణగండం...:** ఇతర ప్రాణులలా తేలు గుడ్లు పెట్టకుండా నేరుగా పిల్లలకు జన్మనిస్తుంది.చిన్న చిన్న తేలు పిల్లలు తల్లి ఉదర పై భాగం నుండి బయటకు వస్తాయి. ఈ పిల్లలు పెద్దవి అయ్యేంతవరకు తల్లి తేలు తన ఉదరభాగం పైనే పెట్టుకొని మోస్తూ ఉంటుంది. ఈ సమయంలో తేలు పిల్లలు తమకు కావాలిసిన ఆహారం కోసం తమ తల్లి ఉదరభాగాన్ని కొద్ది కొద్దిగా తింటూ ఉంటాయి. ఈ కారణాల వల్ల తల్లి తేలుకి కొన్ని సందర్భాల్లో ప్రాణగండం ఏర్పడుతుంది. కాగా తేలుపై ఆల్కహాల్ లేదా సారాయి చుక్కగాని వేస్తే తనకు తాను కొండితో కుట్టుకునిఆత్మహత్య చేసుకుని చనిపోతుంది.

**సేకరించిన విషాన్ని ఏం చేస్తున్నారు...:** పూర్వకాలంలో రోగాలు నయం చేయడానికి మన పూర్వీకులు ఔషధమొక్కల నుండి వివిధ రకాల పసర్లు, లేపనాలు, తదితర మందులుతయారుచేసి రోగాలు తగ్గించేవారు. సైన్స్ అభివృద్ధి చెందుతుండటంతోప్రాణాంతకమైన తేలు, పాము, విషాల నుండి మందులు తయారుచేసి కొత్త కొత్త రోగాలను నయం చేస్తున్నారు. తేలు నుండి సేకరించిన విషాన్ని ద్రవరూపం నుండి ఘన రూపంలోకి మార్చి పొడి చేసి విక్రయి స్తున్నారు. దీనిని మెదడులోని క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందకుండా అరికట్టేందుకు, యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ , సౌందర్య సాధనాలు, కీళ్ల నొప్పులు, జీర్ణ వ్యవస్థ వ్యాధుల తయారీలో వినియోగిస్తున్నారు.

**ఏఏ రోగాలకు వినియోగిస్తున్నారు...:** తేళ్లలలో ఉండే నల్లటి తేలును "డెత్ స్టాకర్ "అంటారు.. ప్రపంచంలోనే అత్యంత విష పూరిత మైన తేలు ఇదే. దీనిని స్థానికంగా "మండ్ర కప్ప" అని కూడా పిలుస్తారు. దీని విషంలో " క్లోరో టాక్సిన్" తో పాటు "న్యూరో టాక్సిన్" లు ఉంటాయి. ఇది మానవ శరీరంలోని నాడీ వ్యవస్థ పై ప్రభావాన్ని చూపుతాయి. దీని విషం లీటరు 84 కోట్లు. ఈ తేళ్లు ఉత్తర ఆఫ్రికా దేశాలలో ఎక్కువగా కనబడతాయి. 'భారత్ లో కనిపించే తేళ్లు సాధారంగా ఎర్రగా ఉంటాయి. వీటి విషం లీటరు 80 కోట్ల వరకు ఉంటుంది. ఈ విషాన్ని సేకరించిన తర్వాత ఘనీభవింప చేసి పొడిగా మార్చి దానిని, మెదడులో ఉన్న క్యాన్సర్ కణుతుల నివారణకు వినియోగిస్తు న్నారు. మెదడు ఆపరేషన్ చేయవలసి వస్తే వైద్యులు ఆపరేషన్ చేసిన క్యాన్సర్ సోకిన భాగంలో ఈ విషాన్ని రాసినట్లయితే క్యాన్సర్ తిరిగి అభివృద్ధి చెందనట్లు వైద్యులు గమనించారు. అంతేకాకుండా ఈ విషం "ఐబిరియో టాక్సిన్ "కీళ్లవాతాన్ని తగ్గిస్తున్నట్లు అమెరికా శాస్త్రవేత్తలు పరిశోధనలో తేలింది. ముఖ్యంగా బిపి, గుండెపోటు, మతిమరుపు, దీర్ఘ వ్యాధుల వ్యాధుల నొప్పులకు కూడా ఈ విషాన్ని వినియోగిస్తూ మందులు తయారు చేస్తున్నారు.




## అల్లినగరం గ్రామ సచివాలయంలో

# సిబ్బంది కొరత

### ఏఎన్ఎం, డిజిటల్ అసిస్టెంట్, సర్వేయర్ పోస్టులు ఖాళీ.

### బదిలీలతో అరకొరగా పనిచేస్తున్న గ్రామ సచివాలయం.

### సమయపాలన పాటించని కొందరు ఉద్యోగులు.

### అసౌకర్యానికి గురవుతూ నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 4**

అల్లినగరంలోని గ్రామ సచివాలయం లో సిబ్బంది కొరత ఏర్పడడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. అల్లినగరంలోని గ్రామ సచివాలయంలో గ్రామ సచివాలయ కార్యదర్శి ,వ్యవసాయ శాఖ సహాయకులు పశుసంవర్ధక శాఖ సహాయకులు, వీఆర్వో ,వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసు ,ఏఎన్ఎం, డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్ పోస్టులు ఉన్నాయి. అయితే ఏఎన్ఎం, డిజిటల్ అసిస్టెంట్ ,సర్వేయర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏఎన్ఎం పోస్టు గత చాలా కాలంగా ఖాళీగా ఉండగా, ఇటీవల జరిగిన బదిలీలలో సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్ పోస్టులకు ఖాళీలు ఏర్పడ్డాయి. ఖాళీగా ఉన్న డిజిటల్ అసిస్టెంట్ పోస్టుకు రెడ్డి చర్ల గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న జయసింహాను డిప్యూటేషన్ పై నియమించారు .అయితే ఆ ఉద్యోగి సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు .అలాగే మహిళా పోలీసుగా పనిచేస్తున్న శ్రీలతను ఎడమ కళ్ళు గ్రామ సచివాలయానికి బదిలీ చేయగా, ఆమె స్థానంలో చింతలపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సౌమ్యను నియమించారు. అయితే ఆమె ఇప్పటివరకు విధులలో చేరలేదని సిబ్బంది చెప్పారు . గత వారంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా బదిలీపై వచ్చిన పద్మశ్రీ నీ మళ్లీ కొమరోలు బదిలీ చేయగా ,ఆమె స్థానంలో శిరీష అనే ఉద్యోగి నియమించారని అయితే ఆమె ఇంకా విధుల్లో చేరలేదని చెబుతున్నారు .ఇక సచివాలయ సిబ్బందిలో కొందరు సమయపాలన పాటించడం లేదని దీనితో తాము అసౌకర్యానికి గురవుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. కావున అల్లినగరం గ్రామ సచివాలయంలో ఏర్పడిన ఖాళీలను వెంటనే భర్తీ చేసి ఉద్యోగులు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకొని తమ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు పెన్ పవర్ ప్రతినిధి గ్రామ సచివాలయాన్ని సందర్శించగా గ్రామ సచివాలయ కార్యదర్శిగా పనిచేస్తున్న దస్తగిరి సెలవు పత్రం ఎంపీడీవోకు సమర్పించి ఒంగోలుకు వెళ్లినట్లుగా సిబ్బంది చెప్పారు. ఇదే విషయం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ధ్రువీకరించారు. ఇక గ్రామ సచివాలయంలో అగ్రికల్చర్ సిహెచ్ రమణమ్మ ,ఎనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ నీలిమ ,వీఆర్వో పివి రమణ, మహిళా పోలీస్ శ్రీలత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆఫ్రిద్ విధులలో కనిపించారు.


# శివాలయాలకు పోటెత్తిన భక్తులు

### శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం శోభ!!

### కార్తీక మాసం సందర్భంగా భారీగా పోటెత్తిన భక్తులు!!

### దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు









**పెన్ పవర్ గిద్దలూరు నవంబర్4**

కార్తీక మాస తొలి సోమవారం కావటంతో గిద్దలూరు పరిసర ప్రాంతాల్లో ని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఆయా ఆలయాల్లో పరమ శివుని దర్శించి అభిషేకాది కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఆలయాల్లో దీప కాంతుల ను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. గిద్దలూరు మండలం నల్లమల అటవీ ప్రాంతం లో పాపులీడు లోవె లసిన భైరవేశ్వర స్వామి ఆలయం,కృష్ణంశెట్టి పల్లి సమీపంలో ని భీమా లింగేశ్వర స్వామి ఆలయం ,రాచర్ల మండలం రామాపురం సమీపంలో ని సిద్ధి భైరవేశ్వర ఆలయం,మోక్షగుండం సమీపం లో ని ముక్తేశ్వర ఆలయం,సోమిదేవిపల్లి గ్రామంలో వెలిసిన రామ భీమా లింగేశ్వర ఆలయం ల కు భక్తులు పోటెత్తారు. దీంతో నల్ల మల అటవీ ప్రాంతం శివ నామస్మరణ తో మారు మ్రోగింది. ప్రధానం గా గిద్దలూరు పట్టణంలో దక్షిణ కాశీ గా వెలుగొందుతున్న శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయానికి కార్తీక శోభ సంతరించుకుని భక్తులు సోమవారం వేకువజామున నుండే తరలి రావడం పాతాళ నాగేశ్వరుడికి అభిషేకాది ప్రేత్యేక పూజ ల ను ,పార్వతి అమ్మవారికి కుంకుమార్చన ల ను నిర్వహించి మహిళలు దీపాల ను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే ఆలయ ప్రాంగణంలో వె లసిన నాగుల కట్ట ను సందర్శించి ప్రేత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా దేవస్థానం లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈ ఓ చిక్కుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్ల ను చేశారు. శ్రీ పాతాళ నాగేశ్వరుడి దర్శనానికి భక్తులు క్యూ లైన్ల లో నిల్చున్నారు. పురాతన మైన క్షేత్రమైన శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో పాతాళ నాగేశ్వరుడు పాతాళ బిలం లో దర్శనం ఇస్తారు.పాతాళ బిలం లో కి మెట్లు దిగి వెళుతుండగా ముందుగా భీమేశ్వరుణ్ణి దర్శించికొని అనంతరం బిలం లో వె లసిన పాతాళ నాగేశ్వరుణ్ణి అభిషేకించటం ఇక్కడి ప్రత్యేకత.అమ్మవారు పార్వతి దేవి బిలం పై భాగం లో వెల సి ఉంటుంది. ఈ కార్తీక మాసం ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు దుర్భాక అనిల్ కుమార్ శాస్త్రి మాట్లాడుతూ మాసాలలో కెల్లా అత్యంత పవిత్రమైన మాసం కార్తీక మాసం అని తెలుగు సంవత్సరంలో 8వ మాసంలో చంద్రుడు కృత్తిక నక్షత్రంలో ప్రవేశించడం వలన ఈ మాసానికి కార్తీక మాసం అనే పేరు వచ్చింది అని ఈ మాసం పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన దని పేర్కొన్నారు. శివుడు అభిషేక ప్రియుడు అని ఈ మాసం లో శివుణ్ణి అర్చించి అభిషేకిస్తే మంచి ఫలితాలు దక్కుతాయని తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రం అయిన పాతాళ నాగేశ్వర స్వామి దేవాలయం సకల శిల్ప సౌందర్యం తో అలలారుతుందని ఈ ఆలయానికి ఎంతో విశిష్టత ఉందని ఈ ప్రాంతంలో పూర్వం మునులు, సిద్ధులు నివసించు తపమాచరించారని,కాల జ్ఞాన కర్త విరాట్ పోతులూరి బ్రహ్మంగారు కూడా పాతాళ నాగేశ్వరుడిని అమ్మ వారిని దర్శించి పూజలు నిర్వహించారని ఇక్కడి శాసనాలు తెలుపుతున్నాయన్నారు.ఈ ఆలయం బిలం లో నుండి కాశీ వరకు మార్గం ఉందని ప్రతీది అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ ఆలయంలో లింగోద్భవ సమయంలో దేవతలు ఈ స్వామి ని అభిషేకిస్తారని అందుకు నిదర్శనం గా ఇప్పటి కీ లింగోద్భవ కాలంలో స్వామి వారు వెలసిన బిలం మొత్తం చెమ్మ తో నిండిపోయి స్వామి పై నీటి బిందువులు గా రాలుతుండటం మరే దేవాలయం లో లేదని అనీల్ శాస్త్రి పేర్కొన్నారు.

# శివాలయం నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**విశ్వ హిందు పరిషత్ డిమాండ్**
**నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్**



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 4**

బాపట్ల పట్టణం గంగా పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ (శివాలయం) నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని విశ్వ హిందు పరిషత్ తరపున డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ కు మద్దతుగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో శివాలయం నూతనంగా నిర్మించడానికి నిర్మూలన చేసిన నేపథ్యంలో, పునర్నిర్మాణం పూర్తి చేయలేదని, నేటి కూటమి ప్రభుత్వంలో గడిచిన ఐదు నెలల నుంచి ఇటుక రాయి కూడా పెట్టలేదని విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈ దేవాలయం త్వరగా నిర్మాణం చేపట్టి వెను వెంటనే పూర్తి చేయాలన్న డిమాండ్ తో నిరసన తెలియజేశారు. నిరసన తెలిపిన వారిలో ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, బిజెపి నాయకులు, ధూళిపాళ్ళ శీను, బండ్రెడ్డి రజిని, తదితరులు ఉన్నారు.

# టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మిని కలిసిన పలువురు నాయకులు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 4**

టిటిడి బోర్డు సభ్యులుగా కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి ఎంపిక చేయడం శుభ పరిణామం అని తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దాల డేవిడ్ అన్నారు.బాపట్ల నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు టీటీడీ బోర్డు సభ్యురాలిగా ఎన్నికైన పన బాక లక్ష్మిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా దుశాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. కేంద్ర మంత్రిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు .ఎంతో అనుభవం కలిగిన పనబాక లక్ష్మికి టీటీడీ బోర్డు సభ్యునిగా ఎంపిక చేయడం సంతోషకరమన్నారు టీటీడీ బోర్డు సభ్యునిగా ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పనబాకను కలిసిన వారిలో లేళ్ల వెంకటప్పయ్య, మంతెన రామచంద్ర రాజు మద్దిబోయిన తాతయ్య ఆసిఫ్ హుస్సేన్ పఠాన్ ఆరిఫ్ వున్నారు.

# పొదిలిలో శివనామ స్మరణతో మారుమోగిన నిర్మ మహేశ్వర దేవాలయం





**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 4**

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా పొదిలి పట్టణంలోని శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగిపోయాయి ప్రధానంగా పట్టణంలోని దక్షిణ కాశీగా వెలుగొందుతున్న నిర్మ మహేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండే భక్తులు స్వామి దర్శనం కోసం బారులు తీరారు ఆలయ ప్రాంగణంలో మహిళలు కార్తీకదీపం తమ మొక్కులు తీర్చుకున్నారు దేవాలయానికి విచ్చేసిన భక్తుల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయం వద్ద ఎటువంటి జరగకుండా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నేతృత్వంలో పొదిలి ఎస్ ఐ వివేమన గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# గంజాయి దొంగలకు ముక్కుతాడు వేసిన పోలీసులు

**గంజాయిచోరి కేసులలో ముద్దాయిలు అరెస్ట్**
**కేసు ఛేదించుటలో ప్రతిభ కనపరిచిన పోలీసులకు ఎస్పీ అభినందన**
**గంజాయి పై ఉక్కుపాదం**
**గంజాయి ఆనవాళ్లు కనిపిస్తే చర్యలు తప్పవు**
**స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ :రూ.23,18,900/-**
**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**







**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 4**

దొంగచాటుగా గంజాయి అమ్ముతూ,జిల్లాలో దొంగతనాలు చేస్తున్న ఆకతాయిలకు ప్రకాశంజిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచనల మేరకు ముకుతాడు వేసి అరెస్టు చేశారు.గంజాయి మీద ప్రత్యేక నిఘా ఉంచాలనే ఆదేశాల మేరకు,ఎ స్పీ స్వీయ పర్యవేక్షణలో దర్శియస్ డి పి ఒ బి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లు కు రాబడిన సమాచర%ళి% మేరకు పొదిలి యస్ ఐ తన సిబ్బందితో కలిసి పొదిలి పట్టణము లోని బీ ఎస్ ఎన్ ఎల్ ఆఫీస్ వెనుక ఫ్లాట్స్ వేసిన ఖాళీ స్థలము వద్దకు వెళ్ళి,అక్కడ వున్న ముద్దాయిలను పట్టుకొని, మధ్యవర్తుల సమక్షంలో వారిని విచారించగా వారిలో మహేది హుస్సేన్ 1.350 %చవీరీ% గంజాయి తీసుకుని వచ్చి, దానిని 23 18 900 లక్షల విలువ కలిగిన గంజాయి మిగిలిన ముద్దాయిల ద్వారా అమ్మించి సోమ్ముచేసుకుందామనే ఆలోచనతో ఉండగా, సీఐ వారిని పట్టుకుని వారి వద్ద నుండి 1.350 %చవీరీ% గంజాయి, మరియు రూ. 6700/- నగదు ను స్వాధీన పరుచుకున్నారు.వారిని విచారించగా, షేక్ కృపారావు 8 దొంగతనం కేసుల్లో నేరం చేసినట్లు ఒప్పుకోగా అతని వద్ద నుండి సుమారు 255 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీన0 చేసుకున్నారు. వడిషన వేణుగోపాల్ రెడ్డిని విచారించగా అతను,తరుణ్ ఇద్దరు కలిసి పొదిలిలో చేసిన దొంగతనం ఒప్పుకోగా అతని వద్ద పొదిలిలో దొంగలించిన 24 గ్రాముల గల నల్లపూసల దండ,షేక్ తరుణ్ వద్ద నుండి 24 గ్రాములు గల ఒక బంగారు నాన్ తాడు స్వాధీన పరుచుకున్నారు.వీరితో పాటు ఆవుల బ్రహ్మయ్య వద్ద నుండి ఒక హోండా షైన్ మోటార్ సైకిల్ ను దర్యాప్తు నిమిత్తము స్వాధీన పరుచుకొన్నారు.పై కేసు లో షేక్ కృపారావు, టంగుటూరు, వినుకొండ, కందుకూరు, నెల్లూరు, బాపట్ల, తెనాలి, అద్దంకి పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగ లించిన సొత్తు గా గుర్తించారు.వీరిని క్రైమ్ నెంబర: సీఆర్.నంబర్ . 209/2024 యూయస్ 8 (సి ) ఆర్ %గీ%20(బి) (ఐ ) (బి ) యన్ డి పి యస్ యాక్ట్ పొదిలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.ముద్దాయిలు మహేది హుస్సేన్,తండ్రి షాపూర్ హుస్సేన్ ఇతనిపై ధోబి పడ, జాంక్,నూపాడ జిల్లా, ఒడిస్సా రాష్ట్రం ఒక చోరి కేసు లో ముద్దాయి.రావిపాటి జగదీష్ విశాఖపట్నం లో కొన్న గంజాయి తన వద్ద వుంచుకొని,జగదీష్ చెప్పినప్పుడు గంజాయి ఒంగోలుకు తీసుకొని వచ్చిఅమ్ముతుంటాడు.ఇతని పై కశింకోట పోలీస్ స్టేషన్, విశాఖపట్నం రూరల్ జిల్లా నందు ఒక చోరి కేసు నమోదుఅయ్యాయి.షేక్ కృపారావు, తండ్రి హుస్సేన్, విజయనగర్ కాలనీ,ఒంగోలు టౌన్.2009 సం. నుండి ఒంటరిగా నడుచుకొంటూ వెళు తున్న మహిళా మెడలో నుండి బంగారు చైనులను దొంగాలించినాడు.ఇతను 23 చోరి కేసులలో ముద్దాయి. వడిషన వేణుగోపాల్ రెడ్డి, తండ్రి లక్ష్మా రెడ్డి,రామభద్రాపురం గ్రామము,తాళ్లూరు మండలము.గత%ళి%లో కప్పురాల తిప్పకు చెందిన మాల్యాద్రితో కలిసి అంధ్ర ప్రదేశ్, హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో దొంతనములు చేశారు15 చోరి కేసులుఉన్నాయి.ఆవుల బ్రహ్మయ్య,తండ్రి వెంకటేశ్వర్లు, యస్ టి కాలనీ, ఎర్రగొండపాలెం మండలము. ఇతను ఒక చోరి కేసులో ముద్దాయి.ముద్దాయిలను ఆదివారం సాయంత్రం పొదిలి పట్టణము లోని బీయస్ యన్ యల్ వెనుక ఖాళీ ప్లాట్స్ స్థలములో అరెస్టు చేసి, వారి వద్ద నుండి 1.350 %చవీరీ% గంజాయి, సుమారు 303 గ్రాముల బంగారము,ఒక మోటార్ సైకిల్, 6700రూ నగదు. సొత్తు మొత్తం విలువ సుమారు:రూ.23,18,900/ చోరి కేసులలో రికవరీ చేసిన బంగారు వివరములు రెండు పేటల బంగారు చైను గురించి టంగుటూరు పోలీస్ స్టేషన్ లో యఫ్ ఐ ర్ నెంబర్ 200/2023 యు యస్ 379 ఐపీసీ (షేక్ కృపారావు వద్ద రెండు పేటల బంగారం తాడు గురించి తెనాలి 3వ పట్టణ పోలీస్ స్టేషన్ లో యఫ్ ఐ ర్ నెంబర్ 244/2024 యూ /ఎ స్ 304 బి యన్ యస్, నల్లపూసల దండ కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ లోయఫ్ ఐ ర్ నెంబర్ 91/2024 యూ /ఎస్ 304 బి యన్ యస్,బంగారు బొందుదారం మోడల్ చైను,గోపి మోడల్ చైను ల గురించి నెల్లూరు టౌన్ ని వేదాయపాలెం పోలీస్ స్టేషన్ లో యఫ్ ఐ ర్ నెంబర్ 284/2024 యూ /ఎస్ 134, 307 బి యన్ యస్,బంగారు నాన్ తాడు వినుకొండ టౌన్ పోలీస్ స్టేషన్ లో యఫ్ ఐ ర్ నెంబర్ 225/2024 యూ /ఎస్ 134, 303 (2) బీ యన్ యస్,బంగారు చైను బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో యఫ్ ఐ ర్ నెంబర్ 315/2024 యూ /ఎ స్ 304 బీయన్ యస్,బంగారు చైను తెనాలి 1వ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 206/2024యూఎస్ 304 బి ఎన్ ఎస్ బంగారు చైను అద్దంకి పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 301/2024 యూఎస్ 303 బి ఎన్ ఎస్, బంగారు నల్ల పూసల దండ పొదిలి పోలీస్ స్టేషన్ కేసు నెంబర్ 83/2024 యూఎస్ 457, 380 ఐపీసీ రికవరీ చేయగా,వడిషన వేణుగోపాల్ రెడ్డి నుండి ఒక బంగారు నాన్ తాడు దండ పొదిలి పోలీస్ స్టేషన్ లో కేసు నెంబర్. 83/2024 యూఎస్ 457, 380 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ఈ కేసులోని ముద్దాయిలను పట్టుకోవటం చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవటంలో ప్రతిభ కనపరిచిన దర్శి డిఎస్పీ బి.లక్ష్మి నారాయణ,పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు,పొదిలి ఎస్సై వి.వేమన,పొదిలి హెడ్ కానిస్టేబుల్ లు కె.పూర్ణచంద్ర రావు, ఎండీ .షాకీర్, యస్.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ లు గౌతమ్ కుమార్,కోటేశ్వర రావు, వీరాజు,బాల మురళిలను ప్రకాశం జిల్లా ఎస్పీఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించి,రివార్డ్స్ ను ప్రకటించారు.

# అర్జీదారులకు రక్షణ న్యాయం అందిస్తాం

**జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్**
**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 4**




ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీదారులకు సత్వర న్యాయం చేసి రక్షణ కల్పిస్తామని,ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వర చర్యలతో భాదితులకు న్యాయం అందిచుటమె పోలీసుల లక్ష్యమని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఉన్నత పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు.వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి, ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. 74 అర్జీలు రాగ ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, భూవివాదాలు, జాబ్ ఫ్రాడ్స్ఇతర విషయాలపై పిర్యాదులు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని జాబ్ కోసం ఆన్లైన్లో సెర్చ్ చేస్తుండగా ఒక వ్యక్తి పరిచయం అయి ఎయిర్ పోర్ట్ లో తనకు హెల్పర్ గా జాబ్ ఇప్పిస్తామని చెప్పి తన వద్ద నుండి 35 వేల రూపాయలు ఫోన్ పే చేయించుకొని, ఆతర్వాత ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, ఇంకా పదివేల రూపాయలు పంపించు సమాధానం చెపుతానని మెసేజ్ పంపినట్లు, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తాళ్లూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్,డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, యస్ సి,యస్ టి సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు,ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి,రజియా సుల్తానా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుస్వరాల ప్రసాదుకు అరుదైన గౌరవం



**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 4**

సింగర్ ఎస్.వీఎస్. ప్రసాద్. డాక్టర్ స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు.విజయవాడకు చెందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ డాక్టర్ స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రధానం చేసింది. విజయవాడ గాంధీనగర్ లోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఆ సంస్థ నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ప్రకాశం జిల్లా, పేర్ణమిట్ట కు చెందిన ప్రముఖ సింగర్ ఎస్. వి. ఎస్. ప్రసాద్ ని ముఖ్య అతిథులచే జ్ఞాపిక ప్రశంసా పత్రం,దుస్సాలువా,గజమాలతో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఘనంగా సత్కరించారు.సంస్థ వ్యవస్థాపకులు డా.మాడుగుల రత్నకుమారి,ప్రధాన కార్యదర్శి డా. యూవీ రత్నంలతో పాటు ముఖ్య అతిథులు గౌరవ అతిథులు వివిధ రంగాలకు చెందిన అతిరథ మహారథులు అవార్డు గ్రహీతలను అభినందించారు.ప్రసాద్ సింగర్ గా గత కొంతకాలం నుంచి కళారంగానికి, సమాజాభివృద్ధికి అసాధారణమైన సహకారం అందించినందుకు గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

# రామాయపట్నం పోర్టు పరిధిలోకి సాలిపేట బిసి కాలనీని చేర్చి నష్టపరిహారం చెల్లించాలి

***కలెక్టర్‌కు సాలిపేట గ్రామస్తుల వినతి -కలెక్టర్ కార్యాలయం వద్ద సాలిపేట గ్రామస్తులు ధర్నా***
***కందుకూరు సబ్ కలెక్టర్ చే విచారణ చేపిస్తానని భరోసా***



**గుడ్లూరు, పెన్ పవర్, నవంబర్ 04:**

రామాయపట్నం పోర్టు పరిధిలోకి సాలిపేట బీసీ కాలనీ చేర్చి వారికి 2013 చట్టం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేయాలని సీఐటీయూ, పోర్టు నిర్వాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో నెల్లూరు జిల్లా కలెక్టర్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద సాలిపేట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, అల్లాడి గోపాల్, కోలగట్ల సురేష్, జి వెంకటేశ్వర్లు వీరికి సంఘీభావం తెలుపుతూ ప్రసంగించారు. పోర్టు యాజమాన్యానికి లాభాలు తెచ్చి పెడుతూ, పోర్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులకు మాత్రం మొండి చెయ్యి చూపిస్తుందని నాయకులు అన్నారు. సాలిపేట పంచాయతీ పరిధిలో కర్లపాలెం, సాలిపేట ఎస్టి బీసీ కాలనీలు ఉన్నాయని, కర్లపాలెం, సాలిపేట ఎస్టి కాలనీలను, పోర్టు పరిధిలో చేర్చి వారికి ప్యాకేజీ అమలు చేశారని నాయకులు గుర్తు చేశారు. మధ్యలో ఉన్న సాలిపేట బీసీ కాలనీ సర్వే చేసి పరిహారం ఇవ్వకుండా వదిలివేయడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వ విధానాన్ని నాయకులు దుయ్యబట్టారు. పోరాటం ద్వారా తమ హక్కులు సాధించుకోవాలని వారు నిర్వాసితులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాలిపేట గ్రామస్తులు మాట్లాడుతూ సాలిపేటలో ఉన్న సాగు భూమి మొత్తాన్ని పరిశ్రమల కోసం తీసుకుంటున్నారు. రైల్వే ట్రాక్ కోసం మరికొంత భూమిని తీసుకున్నారు. ఈ ట్రాక్ వలన 60 ఎకరాలు పట్టాభూమికి నీరు ప్రవహించే సుబ్బయ్య గుంటను పూడ్చివేసిన కారణంగా, పంటలు పండక రైతులు ఈ సంవత్సరం దివాలా తీశారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మేము ఏవిధంగా జీవనం కొనసాగించాలని కలెక్టర్ కు వారు విన్నవించుకున్నారు. రైల్వే ట్రాక్ నిర్మాణానికి భారీ వాహనాలు ఉపయోగించడం వలన, స్కూలుకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, భూములు తీసుకొని మా ఇల్లు ఇక్కడే ఉండడం వల్ల మాకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, పనులు దొరక్క పస్తులతో అల్లాడే పరిస్థితి వస్తుందని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. మా పశువులు, మేకలు, గొర్రెలు మేపుకోవడానికి అవకాశం ఉండదన్నారు. మా భూములు కోల్పోయి కూలీలుగా మారిపోతామని తమ ఆవేదనను వెలిబుచ్చారు. మాకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లవలసిన పరిస్థితి దాపురించిందని అన్నారు. ఇటువంటి ఇబ్బందులతో మేము సతమతమయ్యే కన్నా, మా భూములతో పాటు మా ఇల్లు కూడా తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగా కలెక్టర్ కి విన్నవించుకున్నారు. సాలిపేట గ్రామస్తుల గోడును విన్న కలెక్టర్ స్పందిస్తూ వెంటనే కందుకూరు సబ్ కలెక్టర్ చే ఎంక్వైరీ వేయిస్తానని, పరిశీలన అనంతరం మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శులు, గోగుల శ్రీనివాసులు, అల్లాడి గోపాలు, కోలగట్ల సురేష్, జి వెంకటేశ్వర్లు సాలిపేట గ్రామస్తులు, అట్లా కోటయ్య, కొమరిక కోటయ్య, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, సన్నె బోయిన శ్రీరామమూర్తి కవర్తపు వాసుదేవరావు, బండారు రామారావు, సన్న బోయిన మాలకొండయ్య, చల్లా వేణు స్వామి, సుధాకర్, రామ్మోహన్ రవి రమేష్ కృష్ణ పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పనుల ప్రారంభం

**టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు**






**పెన్ పవర్ పామూరు నవంబర్ 04**

పట్టణంలోని విరాట్ నగర్ కాలనీ నందు సోమవారం సీసీ రోడ్డు భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా నొస్సం నాగేంద్ర చారి పువ్వాడి వెంకటేశ్వర్ల ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ విరాట్ నగర్ కాలనీ నందు 50 లక్షల రూపాయలు మంజూరు చేసిన సిమెంట రోడ్డుకు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యక్షులు నొస్సం నాగేంద్ర చారి , ఏయ్ , మస్తాన్ వలి,అమిర్జాన్ ,మస్తాన్ ,నొస్సం సుఖేష్ ఆచార్యులు, ఇర్రి కోటిరెడ్డి, ఖజా రహమతుల్లా, శివ ఖజారహమతుల్లా, ,వి.సురేష్ బాబు ,నీలకంఠం, ప్రసాద్ విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు,టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి విరాళాలు





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4**

కందుకూరు పట్టణంలో కనిగిరి రోడ్డు నందు ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణ వెనుక భాగంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి భారీ విరాళాన్ని అందజేశారు. వలేటివారిపాలెం మండలంలోని నలదలపూరు మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు ధర్మపత్ని ఈశ్వరమ్మ రూ. 1,01,116 అందజేశారు. ఎర్రా రెడ్డిపాలెం గ్రామానికి చెందిన రాజారపు మాలకొండయ్య ధర్మపత్ని పావని రూ. 1,00,116 కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి వారి కుటుంబ సభ్యులకు హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్య గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకట నరసింహ, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి, మాదాల నర్సింగరావు పాల్గొన్నారు.

# సీఎంని కలిసిన వేమిరెడ్డి దంపతులు

### ప్రశాంతి రెడ్డికి టిటిడి బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించడంపై ధన్యవాదాలు



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు నవంబర్ 4:**

కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం అమరావతిలోని సీఎం నివాసానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులు సీఎం ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. టిటిడి బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించడంపై సీఎం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేవదేవుడి సేవకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శ్రీవారి భక్తులకు సేవ చేస్తామని వారు స్పష్టం చేశారు.

# అక్రమ మద్యం పట్టివేత




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్4**

గిద్దలూరు మండలం పొదలగుంటపల్లెలో అక్రమంగా మద్యం నిలువ ఉంచి అమ్ముతున్న చెరెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తి పై గిద్దలూరుఅర్బన్ సీఐ సురేష్ సోమవారం దాడి నిర్వహించి అతని వద్ద నుండి 37 మద్యం బాటిల్స్ (180ఎం ఎల్) లను స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్ట్ చేశారు జరిగిందని-అక్రమంగా మద్యం , ఇతర మాదకద్రవ్యాలు నిలువుంచి విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,బెల్టుషాపులు నిర్వహించిన చర్యలు తప్పవన్నారు, అక్రమ మద్యం నిలువలపై తమకు సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యన్గా ఉంచి విక్రయ దారులపై కఠిన చర్యలు సుకుంటామని సీఐ తెలిపారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక శోభ

**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 4**



శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ శివాలయంలో కార్తీక సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలో అన్ని శివాలయాల్లో కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో ఆలయంలో మహిళలు భక్తులు తెల్లవారుజాము నుండి శివాలయాన్ని చేరుకొని స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహిళలు భక్తులు దీపాలు వెలిగించారు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేయాలి

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4**

26 పొగాకు బోర్డు వేలం కేంద్రం లో ప్రాంతీయ అధికారి కార్యాలయం కందుకూరు -1, 2 వేలం కేంద్రాల రైతులకు పొగాకు ఉత్పత్తుల పంట నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి, పంటలు సాగుపై, అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో . డా ప్రసాద్ బాబు , కె వి కె హెడ్ అండ్ సీనియర్ శాస్త్రవేత్త, కందుకూరు, వి. రాము , ఏ ఓ కందుకూరు - 1,2 వేలం కేంద్రాల నిర్వహణ అధికారులు ఎం.కిరణ్, భి చంద్ర శేఖర్, ప్రాంతీయ కార్యాలయం వేలం నిర్వహణ అధికారి జె. తులసి, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు. డా. ప్రసాద్ బాబు మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు అయిన మిరప, పత్తి, శనగ, కంది, మినుము, పెసర,మొక్క జొన్న, ప్రొద్దు తిరుగుడు, నువ్వులు, జనుము, మొదలగు పంటలు యొక్క నూతన వంగడాల వివరములు యాజమాన్య పద్ధతులు, దిగుబడి, సరాసరి ధర, మొదలగు సాగు మెలుకువలు, వివరించి లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సాధించాలని సూచించారు. ఏ ఓ రాముమాట్లాడుతూ సిడిపి ప్రోగ్రాం కింద రాష్ట్ర ప్రభుత్వం వారు పొగాకు పంటకు ప్రత్యామ్నాయ మైన లాభదాయకమైన పంటల సాగుకై చే చర్యల గురించి వ్యవసాయ విభాగం వారు సరప చేయుచున్న వివిధ ఉత్పత్తులైన ట్రైకోడర్మ విరిడే, జనుము విత్తనములు, మొదలగు వాటి గురించి వివరించారు. జె. తులసి మాట్లడుతూ పొగాకు



పండించు ప్రధాన దేశములైన చైనా, బ్రెజిల్, జింబాబ్వే, మొదలగు దేశముల యొక్క పొగాకు ఉత్పత్తి నిలువలు డిమాండ్ అండ్ సప్లై మరియు ఎగుమతులు , పంట నియంత్రణ ఆవశ్యకతపై రైతులకు పలు సూచనలను తెలియ జేశారు. వేలం నిర్వహణ అధికారులు . కిరణ్, చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ పొగాకు బోర్డు ప్రొడక్షన్ పాలసీ గురించి చర్చించి, పొగాకు బోర్డు అనుమతించిన మేరకే సాగు చేయవలసిందిగా పొగాకు భూమి బ్యారెన్ లు అధిక రేట్ లకు తీసుకోవద్దు అని సూచించారు . అనధికార బ్యారెన్ లను నిర్మించవద్దని, అట్టి నిర్మాణం చేసిన వారిపై బోర్డు వారు తగు చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

# నేటి నుంచి యూజీ మూడో సెమిస్టర్ పరీక్షలు

### పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి

### పరీక్షలను సజావుగా జరపాలని సూచించిన ఏసిఈ డాక్టర్ బి పద్మ



**బ్యూరో పెన్ పవర్,ప్రకాశం నవంబర్ 4**

ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలోని 88 డిగ్రీ కళాశాలలో చదువుతున్న మూడో సెమిస్టర్ విద్యార్థులకు నేటి నుంచి అనగా నవంబర్ 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ బి పద్మజ సోమవారం సాయింత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు గాను ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని 88 డిగ్రీ కళాశాల నుంచి మొత్తం 6942 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు ఆమె తెలిపారు. పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం 35 పరీక్షా కేంద్రాలను, అదే విధంగా 16 నోడల్ కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని డాక్టర్ పద్మజ పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించడం కోసం 40మంది పరిశీలకులను నియమించామని అన్నారు. అంతే కాకుండా పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం కోసం 2 స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందన్నారు. డిగ్రీ మూడో సెమిస్టర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా, సక్రమంగా నిర్వహించేందుకు గాను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అదనపు పరీక్షల నియంత్రణాధికారి ఆద్వర్యంలో నియమింప బడిన 40 మంది పరిశీలకులకు, రెండు స్క్వాడ్ బృందాలకు ఆయా పరీక్షా కేంద్రాల ప్రధానాచార్యులు, యాజమాన్యాలు పూర్తిగా సహకరించాలని డాక్టర్ బి.పద్మజ విజ్ఞప్తి చేశారు.

# సుందరయ్య నగర్ సమస్యలు పరిష్కరించాలి

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4**

కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. కందుకూరు పట్టణం ఆరో వార్డు సుందరయ్య నగర్ నందు ఉన్న సమస్యలు పరిష్కరించాలని కందుకూరు మున్సిపల్ కమిషనర్ అనూష ను కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ కందుకూరు పట్టణానికి సమ్మర్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం కోసం ఆరోజు అక్కడ నివాసం ఉంటున్న పేదల ఇల్లు తొలగించి పక్కనే ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగిందన్నారు. రామతీర్థం నుండి కందుకూరు పట్టణానికి పరిసర ప్రాంతాలకు పైప్లైన్ ద్వారా మంచినీటి వసతి కల్పించారు సమ్మర్ స్టోరేజీ ఆనుకొని పక్కనే ఉన్న సుందరయ్య నగర్ లింబిని వనానికి మంచినీళ్ల పైప్ లైన్ గాని కొళాయి కనెక్షన్ గాని కల్పించలేదు సమ్మర్ స్టోరేజీ నిర్మాణం కోసం నివాసం ఉంటున్న ఇళ్లను తొలగించి పక్కనే ఇల్లు నిర్మించుకోమని స్థలం చూపించారు. ఆ సందర్భంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మాట్లాడుతూ సుందరయ్య నగర్ కాలనీ మోడరన్ కాలనీ చేస్తాము అని అన్నారు. ఆచరణలో ఇప్పటివరకు మున్సిపాలిటీ ట్యాంకర్ ద్వారా చాలీచాలని నీళ్లు పంపిస్తున్నారు తప్ప శాశ్విత పరిష్కారం చేయటం లేదని అన్నారు



వీటితోపాటు పారిశుద్ధ్య సమస్య అనేక సమస్యలు ఉన్నాయని ఈ సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కమిషనర్ అనూష మాట్లాడుతూ తక్షణమే మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపడతామని తెలియజేశారు. మిగిలిన సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ కి సిపిఎం పట్టణ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు టి వెంకట్రావు, ఎస్.కె మల్లిక, ఎం పద్మ ఏం రాయుడు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ తొమ్మిది అర్జీలు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4:**

కందుకూరు పురపాలక సంఘ కార్యాలయమునందు నిర్వహించిన ప్రజా పిర్యాధుల / డయల్ యువర్ కమీషనరు కార్యక్రమము ద్వారా 9 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనరు శ్రీమతి కె. అనూష తెలియజేశారు. ఈ కార్యక్రమములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘ కార్యాలయము కమీషనర్ వారి ఛాంబర్ నందు జరుగు ప్రజా పిర్యాధుల కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవలసినదిగా మున్సిపల్ కమీషనరు కె. అనూష పట్టణ ప్రజలకు తెలియజేశారు. పురపాలకసంఘ పారిశుధ్య వగైరా సమస్యలు కొరకు కార్యాలయ నెం: 9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని తెలిపారు.

# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి

### కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలి

### ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు




**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4**

ప్రకాశం జిల్లాను వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. సోమవారం ఉదయం ఒంగోలు లో జరిగిన డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా కందుకూరు నియోజక వర్గమును ప్రకాశం జిల్లాలో కలిపే అంశము, వలేటివారి పాలెం మండలం లోని మాలకొండ వద్ద ఏర్పాటు చేయదలచిన నిమ్జ్ ప్రాజెక్టు పై తీసుకుంటున్న చర్యలు, ప్రకాశం జిల్లాలో టూరిజం అభివృద్ధి చేయు ప్రాంతాల గురించి, కొత్తపట్నం వద్ద విమానాశ్రయం ఏర్పాటు ఇతర అంశాలపై ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ప్రసంగించారు.

# పొదిలిలో చురుగ్గా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 4**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పొదిలిలో చురుగ్గా సాగుతోంది ఈ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తమ శక్తి వంచన లేకుండా సాగిస్తున్నారు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించి తమ పార్టీ శ్రేణులను కార్యక్రమ నిర్వహణను చేయించడంతోపాటు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు కందుల నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించడంతో పొదిలి మండలంలోని ఆ పార్టీ నాయకులు మరింత ఉత్సాహంతో నూతన సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పట్టణ శాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ సోమవారం నాడు పట్టణంలోని ఎస్టీ కాలనీలో ఇంటింటికి తిరిగి రాష్ట్రంలోనే తెలుగు దేశ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించి తెలుగుదేశం పార్టీ లో నూతనంగా సభ్యత్వం తీసుకునే విధంగా కృషి చేశారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు కూడా పాల్గొన్నారు.

# వరి నారుమడులు పరిశీలించిన వ్యవసాయ అధికారి ఏ లలిత





**కావలి, పెన్ పవర్ నవంబర్ 4**

కావలి రూరల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతులు కావలి పట్టణంలో ని ఇందిరా సీడ్స్ నుండి కొనుగోలు చేసిన వరి విత్తనాలు మొలకెత్తలేదని వచ్చిన ఆరోపణలపై సోమవారం మండల వ్యవసాయ అధికారి ఏ లలిత గ్రామంలో పర్యటించి రైతులు వేసిన వరి నారుమడులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు కావలి పట్టణంలోని ఇందిరా సీడ్స్ లో పలు రకాల విత్తనాలు కొనుగోలు చేసి వారి పొలంలో నాటితే అవి మొలక రాలేదు అని వచ్చిన ఆరోపణలపై రైతులు పొలాల్లో వేసిన నారుమడులను పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన రవీంద్ర ఇచ్చిన కంప్లైంట్ మేరకు కావలి పట్టణంలోని ఇందిరా సీడ్స్ లో విత్తన దుకాణాన్ని తనిఖీ చేశారు. అనంతరం వారి వద్ద నుండి ఐదు రకాల వరి విత్తన నమూనాలను నాణ్యత ప్రమాణాల పరీక్ష నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరిగిందని తెలిపారు. విత్తన లోపం రుజువైతే సదరు విత్తన కంపెనీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 7న మండల సాధారణ సర్వ సభ్య సమావేశం

### ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు

**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 04**



మండల స్థాయి సాధారణ సర్వ సభ్య సమావేశము మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు ఈ నెల 7వ తేదీ గురువారం ఉదయం 11:00 గంటలకు ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన, జరుగునని; మండల అభివృద్ధి అధికారి వై.వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ సమావేశమునకు అందరు ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు మరియు సర్పంచ్ లు తప్పక హాజరు కావాలని అన్నారు. ముఖ్యంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు మీ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారముతో సమావేశానికి హాజరు కావలని ఎంపీడీఓ కోరారు.

# నూతన కార్యవర్గం



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 4**

గ్రామ వ్యవసాయ సహాయకుల జిల్లా సంఘం ఎన్నికలు సోమవారం నాడు పొదిలిలో జరిగాయి స్థానిక వీరిశెట్టి జూనియర్ కళాశాలలో ఆ సంఘం సభ్యులు సమావేశం జరిపి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గ్రామ వ్యవసాయ సహాయకుల జిల్లా అధ్యక్షులుగా బత్తుల వెంకటసుబ్బయ్య, అసోసియే ట్ అధ్యక్షులుగా శ్రీరామ ఏడుకొండలు, గౌరవ జిల్లా అధ్యక్షులుగా గణేష్ సాగర్, ఉపాధ్యక్షులుగా ఎం గౌస్ లాజం, షేక్ మస్తాన్, వి సుమంత్, జి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ వెంకటేష్, కోశాధికారిగా కె సుభాషిని, సంయుక్త కార్యదర్శులుగా రానా ప్రతాప్ నాయక్, బి నవ్య భారతి, మృదులత, షేక్ అజారుద్దీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఈ వినోద్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీగా షేక్ ఆబిద్, మహిళా కార్యదర్శిగా వాణి రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అదేవిధంగా 11 మంది తో కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

# ఖాజీపురంలో 22 క్వార్టర్ల మద్యం స్వాధీనం -ఒకరు అరెస్ట్



**బేస్తవారిపేట,పెన్ పవర్ నవంబర్ 4**

బేస్తవారిపేట మండలంలోని ఖాజీపురం గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపు ద్వారా మద్యాన్ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోని తీసుకొని 22 క్వాటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. అరెస్ట్ చేసిన వ్యక్తిని కోర్టులో హాజరు పరచనున్నట్టు పేర్కొన్నారు. బేస్తవారిపేట మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు సాగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

# మాల ధారణ స్వాములకు నూతన వస్త్రాలు అందజేత

**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 4**


శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులకు ఎమ్ ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక సోమవారం నాడు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నూతన దీక్షా వస్త్రాలను, నూతన మాలలను ఎం ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది మాదాల మనోజ్ కుమార్ అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ మాల ధారణ భక్తులకు తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నూతన వస్త్రాలతో మాల ధారణ చేయించి, మరొక జత నూతన వస్త్రాలను అందజేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. భవిష్యత్తులో ఎంఎస్ఎస్ చారిటబుల్ ట్రస్టు ద్వారా మరి మీ సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నల్లబోతుల మురళి, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, రాంబాబు పాల్గొన్నారు.



# అంకెలను, సంఖ్యలను జమిలీగా ఒడిసిపట్టి కంప్యూటర్లు, క్యాలిక్యులేటర్లు తెల్ల బోయేలా చేసిన,హ్యూమన్ కంప్యూటర్ శకుంతలా దేవి..

### జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు పి స్వరూపరెడ్డి....

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 4**




గణిత శాస్త్రాన్ని జీవితంగా భావించి, అందులోనే సత్య సౌందర్యాలను దర్శించి, తరించిన వ్యక్తి. మనందరి ముందు నిలిచే, స్మృతి పథములో ధ్రువతారగా మెరిసే హ్యూమన్ కంప్యూటర్... శకుంతలా దేవి. శకుంతలది వికాస సహిత విశ్వాసం. అది ఎన్నడు చెదరలేదు. ఆమె బెదిరింది లేదు. మైండ్ డైనమిక్ సిద్ధాంతాన్ని విపులీకరించిన డైనమిక్ పర్సన్. అరుదైన మేధ తనది. జాతి మొత్తానికి అపురూప నిధి. బెంగళూరులో కళ్ళు తెరిచి, అక్కడే కన్ను మూసిన శకుంతల జీవిత జీవితకాలం 83 ఏళ్లు. ఒక్క గణిత శాస్త్రంలోనే కాదు, ఖగోళ, జ్యోతిష్యం మొదలైన రంగాలలో మెరుపు వనిత..శకుంతలా దేవి యని జనవిజ్ఞానవేధిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు ,సోమవారం జనవిజ్ఞానవేధికలో జరిగిన శకుంతల దేవి జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. భారతీయులు ప్రాచీన కాలం నుంచే గణితంలో అద్భుతమైన ప్రావీణ్యాన్ని చూపిస్తూ వస్తున్నారని. సున్నాని ప్రపంచానికి పరిచయం చేసింది భారతీయులేనని.వారి వారసత్వాన్ని ఆధునిక కాలంలో శకుంతలా దేవి కొనసాగించిందన్నారు.ఆమె1929 నవంబర్ 4న బెంగళూరులో ఓ సామాన్య కుటుంబంలో జన్మించిందని. చిన్నప్పటి నుంచే ఆమె మంచి ప్రతిభాపాటవాలను ప్రదర్శించేదని. దీనిని గమనించిన ఆమె తండ్రి ఆమెతో అనేక ప్రాంతాల్లోప్రదర్శనలిప్పించాడన్నారు. అలా అలా ఆమె ప్రతిభ విశ్వ విద్యాలయాలకు చేరిందని. ఆరేళ్ల వయసులో తొలిసారి యూనివర్సిటీ ఆఫ్ మైసూర్‌లో ప్రదర్శన ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ తర్వాత రెండేళ్లకు అన్నామలై విశ్వవిద్యాలయంలో ఆ తర్వాత ఉస్మానియా, ఆంధ్ర విశ్వవిద్యాలయాల్లో బాల మేధావిగా ఆమె పేరు మారుమోగిపోయిందన్నసరు. శకుంతలాదేవికి లెక్కలంటే ఏమాత్రం లెక్కలేదని. ఎంత పెద్ద సమస్యనైనా ఆమె చిటికలో పరిష్కరించేవారన్నారు.తన ప్రతిభను ప్రదర్శించేందుకు ఆమె 1944లో తండ్రి చేయి పట్టుకుని లండన్ చేరుకున్నారని.అనేక విశ్వవిద్యాలయాల్లో, వివిధ సంస్థల్లో ప్రదర్శనలిచ్చారన్నారు. 1950 అక్టోబర్ 5న బీబీసీలో తన గణిత ప్రతిభను ప్రదర్శిం చారని. లెస్లీ మిషెల్ ఇచ్చిన సమస్యను సెకన్లలో పరిష్కరించారన్నారు. ఆ సమాధానం తప్పని మిషెల్ అన్నారు. కానీ శకుంతలా దేవి తాను సరైన సమాధానమే చెప్పానని, సరిచూసుకోమని దృఢంగా చెప్పారన్నారు. ఆవిడ తిరిగి చూసుకుంటే శకుంతలా దేవి సమాధానమే సరైనదని తేలిందన్నారు. ఈ వార్త ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఆమెకు 'హ్యూమన్ కంప్యూటర్' అనే బిరుదు దక్కిందన్నారు.



శకుంతలా దేవి ప్రతిభకు డల్లాస్‌లోని సదరన్ మెథడిస్ట్ యూనివర్సిటీలో జరిగిన సంఘటన మరింత అద్దం పడుతుందని పేర్కొన్నారు. అమెరికాలోని ఈ యూనివర్సిటీ శకుంతలా దేవిని ఆహ్వానించారని. ఆమె ప్రతిభను పరీక్షించే పనిలో భాగంగా 201 అంకెలున్న సంఖ్యకు 23వ రూట్ చెప్పమన్నారు.ఆవిడ 50 సెకన్లలో చెప్పేసిందని తెలిపారు. కానీ అది నిజమో కాదో తెలుసుకోవడానికి అమెరికన్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్ సంస్థలోని యూనివాక్-1101 అడ్వాన్స్‌డ్ కంప్యూటర్‌లో ప్రత్యేక ప్రోగ్రామ్ రాయాల్సి వచ్చిందన్నారు. 1980లో లండన్ ఇంపీరియల్ కాలేజీలో ఆమె గిన్నిస్ రికార్డు సృష్టించారన్నారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా (బెర్క్‌లీ) సైకాలజీ ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ 1988లో శకుంతలాదేవి ఇంటెలిజెన్స్‌ను అధ్యయనం చేశారని. అనేక క్లిష్ట సమస్యలను జెన్సన్ పేపర్‌పై రాసేకంటే అతి తక్కువ సమయంలో ఆమె పరిష్కరించి అతన్ని ఆశ్చర్యపరిచారని.1977లో అమెరికాలో ఓ కంప్యూటర్తోశకుంతలా దేవికి పోటీ పెట్టారని. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కోవడంలో ఈ పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించేశారన్నారు. ఇక 1980 జూన్ నెలలో 13 అంకెలున్న రెండు సంఖ్యలు తీసుకున్నారు76,86,36,97,74,870 అనే సంఖ్యతో 24,65,09,97,45,779 అనే సంఖ్యను హెచ్చవేస్తే ఎంత వస్తుందని లండన్ ఇంపీరియల్ కాలేజిలోని కంప్యూటర్ విభాగంలోని ఓ సూపర్ కంప్యూటర్ శకుంతలా దేవిని ప్రశ్నించిందని. దానికి ఆమె కేవలం 28 సెకన్లలో సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. ఆ సమాధానం.. 18,947,668,177,995,426,462,773,730. ఆ దెబ్బకు గిన్నెస్ రికార్డు ఆమె పాదాక్రాంతమైందని.యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన మానసిక శాస్త్ర ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారన్నారు. గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో చిటికెలో ఆమె చెప్పేవారని.1977లో 201 అంకెలున్న సంఖ్యకు 23వ వర్గం ఎంతో కేవలం 50 సెకండ్లలో చెప్పేశారని.కుంతలా దేవి కేవలం గణిత మేధావి మాత్రమే కాదు. మంచి రచయిత కూడా. స్వలింగ సంపర్కంపై భారత దేశంలో తొలి సమగ్ర రచన అయిన 'ద వరల్డ్ ఆఫ్ హోమోసెక్సువాలిటీ (1977)' శకుంతలా దేవి రాసిందేనన్నారు. దీనితో పాటు గణితం, జ్యోతిషంపై అనేక పుస్తకాలు రాశారని. ఫన్ విత్ నంబర్స్, ఆస్ట్రాలజీ ఫర్ యు, పజిల్స్ టు పజిల్ యు, మాథెబ్లిట్ లాంటి పుస్తకాలు రాశారని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఆఫ్ ఫిలిప్పైన్స్ 1969లో శకుంతలాదేవికి 'మోస్ట్ డిస్టింగ్విష్డ్ ఉమన్ ఆఫ్ ద ఇయర్' అవార్డు ఇచ్చిందని. వాషింగ్టన్ డీసీ 1988లో రామానుజన్ మేథమెటికల్ జీనియస్ అవార్డును ప్రదానం చేసిందన్నారు.శకుంతలా దేవి 1980లో మెదక్ నుంచి ఇందిరా గాంధీపై పోటీ చేశారని. 1980లో బెంగళూరుకు చేరి పిల్లల కోసం అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారన్నారు.ఆమె తన 83వ ఏట 2013 ఏప్రిల్ 21న కన్నుమూశారన్నారు.ఆమె దృష్టిలో లెక్కలంటే కేవలం సూత్రాల సముదాయం కాదు.గణితం అంటే ఓ జీవన విధానం.అని స్వరూపరెడ్డి తెలియజేశారు.

# సూపర్ సిక్స్ పథకాలు ఆమలు చేయాలి




**కావలి, పెన్ పవర్ నవంబర్ 4**

సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వల్ల వ్యవసాయ కార్మికుల పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తున్న పేద ప్రజానికానికి ఎంతో కొంత కుటుంబాలకు ఆర్థిక సహాయం తోడుపుతుందని, సూపర్ సిక్స్ హామీలు అమలు కాకపోవడంతో పేదలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 రూపాయలు అందించాలని, సాంకేతిక కారణాలను పక్కన పెట్టి అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇవ్వాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి తక్షణమే చెల్లించాలని, ప్రతి రైతుకి ఏటా 20, 000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని, మహిళలకు చేయూత పథకం తక్షణమే అమలు చేయాలని, ఇంటింటికి రక్షిత త్రాగు నీరు అందించాలని, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచాలని, పేదలకు పశువులు కొనుగోళ్లు, దాణా, మందులు కొనుగోళ్లపై సబ్సిడీలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గోకులాలు ఏర్పాటు చేసి పశువులు మేత కోసం బంజరు భూములు కేటాయించాలని, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమనికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసింహారావు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి -ఘనంగా శ్రీకాళహస్తి నూతన ప్రెస్‌క్లబ్ కార్యాలయం ప్రారంభం





**శ్రీకాళహస్తి - పెన్ పవర్, నవంబర్ 04**



శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, జర్నలిస్టుల సొంతింటి కల తమ ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ సమీపంలోని పాత మీసేవ మిద్దెపైన శ్రీకాళహస్తి నూతన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పాత్రికేయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాత్రికేయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున మూడు సెంట్ల స్థలం కేటాయించి, నిర్ణీత కాలంలోనే శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ కార్యాలయానికి శాశ్వత భవనాన్ని నిర్మించి ఇస్తామని తెలిపారు. అందులో భాగంగా తాత్కాలికంగా పట్టణ నడిబొడ్డున మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ భవనాన్ని పాత్రికేయుల విజ్ఞప్తి మేరకు శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌కు తాత్కాలిక ప్రెస్‌క్లబ్ భవనాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. పాత్రికేయులు స్వేచ్ఛగా తమ వృత్తిని కొనసాగించవచ్చని, ఎదైనా తప్పు జరిగితే ఎలా పడితే అలా కాకుండా వివరణ కోరి వార్తలు రాస్తే బాగుంటుందని అన్నారు. అదే విధంగా పది రోజుల్లోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయులు ఇన్సూరెన్స్ డబ్బులు తానే చెల్లించి, ఇన్సూరెన్స్ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రెస్‌క్లబ్ సభ్యుల కొరకు రూ.20 లక్షల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన వారు బాధ్యతగా పనిచేసే పాత్రికేయులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం పాత్రికేయులు శాసనసభ్యులను పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, శ్రీకాళహస్తి జెడ్పిటిసి కాపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాకీర్ ఆలీ, లక్కమనేని మధుబాబు, తాటిపత్రి రవీంద్రనాధ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, బాలాజీ రెడ్డి, వన్ టౌన్ సిఐ గోపి, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీకోసం కార్యక్రమానికి 6 అర్జీలు



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 4**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆరు అర్జీలు అందాయని తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 4వ తేదీ సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి ఆరు అర్జీలు అందాయని తాసిల్దార్ తెలిపారు. తనకు బంజరు భూమి మంజూరు చేయాలని కోరుతూ ఒకరు అర్జీ దాఖలు చేయగా, తన పొలానికి ఆన్లైన్ చేశారని అయితే పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ మరొక రైతు అర్జీ దాఖలు చేశారు .తన పొలానికి దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఇంకొక రైతు అర్జీ అంద చేయగా, మాజీ సైనికుడు అయిన తనకు గతంలో అసైన్మెంట్ పొలము మంజూరు చేశారని, అయితే తాము కొమరోలు పట్టణంలో లేకపోవడంతో తన పొలాన్ని వేరే వారు ఆక్రమించుకున్నారని, అందువల్ల ఆక్రమణ గురైన తన పొలాన్ని తనకు చెందే విధంగా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఒక మాజీ సైనికుడు అర్జీ దాఖలు చేశారు. అలాగే మరికొందరు పలు సమస్యలపై అర్జీలు దాఖలు చేశారు. అర్జీదారులు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు .

# టీటీడీ నూతన చైర్మన్‌ను కలిసిన టీడీపీనాయకులు పగడాలప్రవీణ్



**పలమనేరు నవంబరు 04,(పెన్ పవర్)**

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మనుగా ఇటీవల రాష్ట్రప్రభుత్వంచే నియమింపబడిన బి.ఆర్.నాయుడు ను పలమనేరు నియోజకవర్గ పరిధి పెద్దపంజాని టీడీపీ యువ నాయకులు పగడాల ప్రవీణ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు హైదరాబాద్ లోని అయన కార్యాలయంలో ఆయనను కలసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈసందర్భంగా పగడాల ప్రవీణ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా నందమూరి కుటుంబానికి మరియు స్వర్గీయ నందమూరి తారకరామారావుకు మరియు నారా చంద్రబాబు నాయుడు లకు సన్నిహితులుగా ఉంటూ తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉన్న బి.ఆర్.నాయుడు ను టీటీడీ చైర్మన్ గా చేయడం మంచి పరిణామం అని ఆయన కొనియాడారు.

# రాజకీయాలకతీతంగా ప్రకాశం జిల్లా అభివృద్ధి చేస్తాం













**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 4**

ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి రాజకీయ ప్రముఖులు,అధికారులు పాల్గొన్నారు. ఒంగోలు, మార్కాపురం,కనిగిరి, గిద్దలూరు,దర్శి, యర్రగొండ పాలెం, ఎస్.ఎన్ పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు,కందుల నారాయణ రెడ్డి, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, డా. బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి,టి చంద్రశేఖర్, బి.ఎన్ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మరియు దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించి అజెండా అంశాలపై చర్చించగా, పలువురు శాసన సభ్యులు పలు సమస్యలను మంత్రులు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రిఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగే తొలి జిల్లా సమీక్ష మండలి సమావేశంలో వ్యవసాయ శాఖ దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ,మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై కూలంకషంగా ప్రశాంత వాతావరణంలో చర్చించడం జరిగిందని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధి కి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో జిల్లాలో పనిచేసిన మంత్రుల పేర్లను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేరు పేరునా గుర్తుచేస్తూ ప్రకాశం జిల్లా పరిపాలనలో వారి పాత్ర ఎంతో వుందని గుర్తుచేశారు. ప్రకాశం జిల్లా పూర్తిగా వర్షాధారం పై ఆధారపడిన జిల్లా అని, రైతులందరూ అబివృద్ధి చెందాలన్నా,బీడు భూములను వినియోగంలోకి తీసుకురావాలన్నా జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్ట్స్ ను పూర్తీ చేసుకున్నప్పుడే జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని మంత్రి అన్నారు. జిల్లాలో వెలిగొండ, గుండ్లకమ్మ, రామతీర్ధం ప్రాజెక్ట్స్ ముఖ్యమైన ప్రాజెక్ట్స్ వున్నాయని, అందులో ముఖ్యమైన వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తీ చేసుకొంటే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు,కడప జిల్లాలకు కలిపి మొత్తం 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తీ అయితే నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాలకు సాగు,తాగు నీరు అందుతుందని మంత్రి వివరించారు. నేడు ఒంగోలు జాతి ఆవులు,ఎద్దులు అంతరించే పరిస్థితి ఏర్పడిందని, ప్రసిద్ది చెందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వృద్ధి చేసుకోవాల్సిన భాద్యత మనందరిపై వుందన్నారు. జిల్లాలోని చదలవాడ పశు క్షేత్రాన్ని పూర్తీ స్థాయిలో సమగ్రంగా అబివృద్ధి చేసి ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులను వృద్ధి చేసుకొనేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో 50 గోకులంలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అందుకనుగుణంగా గోకులం నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఆవు నెయ్యి ప్రాధ్యానత ఎంతో వుందని, ఎ ఆలయంలోనైనా ఆవు నెయ్యితో కార్యకలాపాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అందువలన పశు సంపద పెంచడంలో భాగంగా గేదెలతో పాటు ఆవులను కూడా వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.అందులో భాగంగా ఆవు సంపదను వృద్ధి చేసేందుకు డ్వాక్రా మహిళలకు రైతులకు ఎక్కువ శాతం సబ్సిడీతో యూనిట్స్ మంజురుకు చర్యలు తీసుకొనేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లాలో మత్స్యకారులు ప్రయోజనాలు దెబ్బతినకుండా తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి ప్రకాశం జిల్లా ప్రాంతానికి తమిళనాడుకు చెందిన హై స్పీడ్ మరబోట్లు రాకుండా చర్చించడంతో పాటు సమగ్రమైన నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.ప్రకాశం జిల్లాలో 890 దేవాలయాలు, 111 ధార్మిక సంస్థ లు వున్నాయని వీటి అన్నింటికీ కమిటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు.జిల్లా లో సర్వీసు ఈనాం భూములు అన్యాక్రాంతం కాకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.దేవాదాయ శాఖకు సంబంధించి లీజు ద్వారా జిల్లాకు 2023-24 సంవత్సరంలో 8.58 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ప్రకాశం జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి పదంలో ముందు నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, జిల్లా ను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా కు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తీ చేసేలా ప్రణాళికా బద్దంగా ముందుకు పోవడం జరుగుచున్నదన్నారు. గత నెలలో ఇరిగేషన్ శాఖ మంత్రి స్వయంగా వచ్చి వెలిగొండ ప్రాజెక్టు పరిస్థితిని చూడటం జరిగిందని,జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులన్నీ రానున్న రెండు నెలల్లో పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తీ చేసేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, స్థల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద జిల్లా అని,ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, మూసీ,పాలేరు నదులు ప్రవహిస్తున్నాయన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు ల కింద గుండ్లకమ్మ, రామతీర్ధం ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. స్వర్ణాంధ్రట2047 విజన్ ప్రణాళిక ను రూపొందించడం జరిగిందని,ఇప్పుడు వున్న జిడిపి రేటు 50,350 కోట్లను రానున్న 5 సంవత్సరాల కాలంలో 15 శాతం వృద్ధి తో ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు.జిల్లాలో చేపట్టిన అనేక ప్రాజెక్టులకు సంబంధించిన భు సేకరణ ప్రక్రియలను పూర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన ప్రాజెక్టు అయిన వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేయడానికి అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు.స్వీకారం కార్యక్రమం కింద జిల్లా లోని అన్నీ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కంపోనేంట్ కింద 120 కోట్ల రూపాయలు మంజురుచేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎస్.సి ఎస్.టి కాలనీల్లో సిసి రోడ్లు,సైడు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రీసర్వే ఏర్పడిన సమస్యలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ,వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేస్తే సుమారు 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రాజెక్టును పరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్య మాట్లాడుతూ జిల్లాలో అన్నీ ప్రభుత్వ అతిధి గృహాలు దెబ్బతిన్నాయని,వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే ప్రభుత్వ కార్యాలయాలు కూడా చాలా వరకు దెబ్బతిన్నాయని, వాటిని కూడా ఆధునీకరించాల్సిన పరిస్థితి వుందని జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ మాట్లాడుతూ,పాలేరు, బింగినిపల్లి చెరువులకు సంబంధించి వాటి స్టోరేజి సామర్ధ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం వుందని,అందుకు అనుగుణంగా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఒంగోలు డైయిరీ ని పునర్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ శ్రీ లంక దినకర్ మాట్లాడుతూ,ప్రకాశం జిల్లా జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేయుటకు ప్రణాళికా బద్దంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వృద్ధి చేసుకోవాల్సిన అవసరం వుందని ఇంచార్జి మ్మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. శాసన మండలి సభ్యులు శ్రీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ, జిల్లాను వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ నగరంలోని పోతూ రాజు కాలువ ఆధునీకరణకు 2014-19 లో 89 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు తయారుచేయగా,2019లో గత ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో 62 కోట్ల రుపాయలతో పనులు చేపట్టి 42 కోట్ల రూపాయలు డ్రా చేయడం జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఇంచార్జి మంత్రిని కోరారు.అలాగే టిడ్కో ఇళ్ళు దాదాపు 80 శాతం పనులు పూర్తీ కావడం జరిగిందని, సంబంధిత లబ్దిదారులకు ఈ గృహాలపై రుణాలు కూడా మంజూరు చేయడం జరిగిందని,వీరికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వగపోగా తీసుకున్న రుణాలకు నెల నెలా బ్యాంకులకు వడ్డీ కట్టుచున్నారని,టిడ్కో ఇళ్ళు త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లా లో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఒంగోలు నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం వుందని, అలాగే రిమ్స్ లో దంత వైద్య కళాశాలను మంజూరు చేయడంతో పాటు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టం ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రిని కోరారు.గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, నియోజక వర్గ పరిధిలో చాలా గ్రామాల్లో భూములను దేవాదాయ భూములుగా నమోదు చేయడం జరిగిందని, దాంతో ఆ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ఈ సమస్యను పరిష్కరించాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.అలాగే నియోజక వర్గ పరిధిలో అనేక చెరువులకు పుడిక తీయాల్సిన అవసరం వుందని సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ,నియోజక వర్గ పరిధిలో ఎక్కువ భూ ఆక్రమణ కేసులు నమోదు కావడం జరిగిందని,వీటిని సమగ్రంగా పరిశీలించి భాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం వుందని, అలాగే తాగునీటి సమస్య కూడా ఎక్కువగా వుందని, వెనుకబడిన ఈ ప్రాంతంలో ఈబిసి సర్టిఫికేట్ జారిలో వారి ఆర్ధిక స్తోమతను దృష్టిలో వుంచుకొని జారి చేయాల్సిన అవసరం వుందని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.ఎస్.ఎస్.పాడు శాసన సభ్యులు బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో చేపట్టిన సిసి రోడ్లు, సైడు కాలువలు నిర్మాణంలో నియోజక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అలాగే పెర్నిమిట్ట వద్ద గల187 ఎకరాల చెరువు వుందని,ఈ చెరువును సమ్మర్ స్టోరేజి ట్యాంకు గా అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. పొదుపు సంఘాల్లో రుణాలకు సంబంధించి అనేక అవకతవకలు జరిగాయని, వీటిపై సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు.దర్శి శాసన సభ్యులు శ్రీ బూచే పల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, తాళ్ళూరుకు వెళ్ళే రహదారి పై చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం త్వరగా పుర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని,అలాగే సచివాలయాలు, ఆర్.బి.కే ల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ లో బిల్లు లు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొగలిగుంట ట్యాంక్ పనులు త్వరగా పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కనిగిరి శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో వున్న చెరువులను స్తిరీకరించాల్సిన అవసరం వుందని, తద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగే అవకాసం వుందన్నారు.యర్ర గొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, నియోజక వర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, త్వరగా వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తిచేసిన ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్ పి ఎ ఆర్ దామోదర్,మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివి నాగ్ జిల్లా రెవెన్యు అధికారి చైనా ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యలోనే కాదు.. క్రీడారంగం లోనూ.. విజయపతాక ఎగుర వేసిన వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆ ర్. ఎన్. కళాశాల విద్యార్థులు



**చీరాల, నవంబర్ 04, పెన్ పవర్**

విద్యా రంగంలోనే కా దు.., క్రీడారంగంలోనూ తమ కు ఎవరూ సాటి రారంటూ, చీరాల వి.ఆర్.ఎస్. అండ్ వై ఆర్.ఎన్. విద్యాసంస్థల విద్యార్థులు, ఆంధ్ర కేసరి ప్రకాశం యూనివర్శిటీ ఇంటర్ కాలేజి యేట్ క్రాస్ కంట్రీ చాంపియన్ షిప్ పోటీలలో, విశేష ప్రతిభ కనబరిచి ట్రోఫీని సాధించడమే కాకుండా, జాతీయస్థాయి పో టీలకు ఎంపికై, కళాశాల పేరు ప్రతిష్టలను మార్మోగించారు. యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. ఈ పోటీలలో యలమంచిలి గ్రూప్ ఆఫ్ డెవలప్మెంట్ ఫౌండేషన్ చే నడుపబడుచున్న, వి.ఆర్.ఎ స్.అండ్ వై.ఆర్.ఎన్ విద్యా సంస్థల విద్యార్థులు వాసుమల్ల నవీన్, దేవరకొండ భరత్ కు మార్, పసుమర్తి కార్తీక్, మీసా ల వేణు మాధవ్, కట్టా తరుణ్ కుమార్,బత్తుల వెంకట మోహా న్, కోటు నాగాంజనేయులు పాల్గొని,10 కిలోమీటర్ల పరుగు పందెంలో, చాంపియన్ షిప్ ట్రోఫీని సాధించారు. వీరిలో ప సుమర్తి కార్తీక్, కోటు నాగాంజ నేయులు, దేవరకొండ భరత్ కుమార్ లు ముగ్గురు నేషనల్ సెలక్షన్స్ కు ఎంపిక అయ్యారు. కట్టా తరుణ్ కుమార్, వాసు మల్ల నవీన్ ల పేర్లు రిజర్వులో ఉన్నాయి. కళాశాల యాజమా న్యం తరుపున జరిగిన, అభి నందన సభలో యలమంచిలి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత యలమంచిలి రామకృష్ణ, కళా శాల అకడమిక్ డైరక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్, స్టూడెం ట్ వెల్ఫేర్ జనరల్ మేనేజర్ పట్టాభి దాన య్య, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సత్యనారాయణ లు పాల్గొని, కళాశాల కీర్తి ప్రతిష్ట లను, మరింత పెంచిన విజేత లైన విద్యార్థులను అభినందించారు.

# గోకులం షెడ్లకు పలుచోట్ల అట్టహాసంగా భూమిపూజ

## ముఖ్యఅతిగా పాల్గొన్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు.

## మండలంలో 21 గోకులం యూనిట్లు మంజూరు.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 04:**

మండలం పరిధిలో పలుచోట్ల గుడ్లూరు,; అమ్మవారిపాలెం, పూరేటిపల్లి, ఆర్.సి.అగ్రహారం గ్రామాలలో గోకులం షెడ్ల ఏర్పాటుకు భూమి పూజను అట్టహాసంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల అభివృద్ధి అధికారి వై.వెంకటేశ్వరరావు హాజరై, భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోందని తెలిపారు. గుడ్లూరు మండలానికి సంబంధించి మొత్తం 21 గోకులం యూనిట్లు మంజూరయ్యాయని ఎంపీడీవో; తెలిపారు. షెడ్లకు అందించే నిధుల వివరాలను ఆయన తెలిపారు. షెడ్డు పరిధి, యూనిట్ విలువ, రాయితీ మరియు రైతు వాటా గురించి వివరించారు. 2 పశువులకు రూ.1,15,000 యూనిట్ విలువ కాగా,;; రూ.1,03,500 రాయితీ లభించగా, రైతు రూ.11,500 చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా 4పశువులకు రూ.1,85,000, రూ.1,66,500, రూ.18,500లు,; 6 కన్నా ఎక్కువుంటే రూ.2,30,000, రూ.2,07,000, రూ.23,000లు,; 20 గొర్రెలు, మేకలు అయితే రూ.1,30,000, రూ.91,000, రూ.39,000లు, 50 గొర్రెలు, మేకలు అయితే రూ.2,30,000, రూ.1,61,000, రూ.69,000లు, 100 కోళ్లు అయితే రూ.87,000, రూ.60,900, రూ.26,100లు, 200 కోళ్లకు రూ.1,32,000 మంజూరు కాగా, రాయితీ రూ.92,400 పోనూ, రైతులు రూ.39,600లు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఎస్.కె అబ్దుల్లా, ఈసీ యు.విజయ్ కుమార్, గుడ్లూరు సర్పంచ్ శంకర్; రైతులు తోపాటు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి సహాయం అందించాలి



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 4**

ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడిసాయం అందిస్తామని హామి ఇచ్చారని, ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యర్రగొండపాలెంలోని సచివాలయం 1 జూనియర్ అసిస్టెంట్ గాయిత్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నదని, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి ,మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మన్నే సాంబశివరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పంటకు బదులుప్రత్యామ్నాయ పంటలు సాగు చేయండి



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 4**

గిద్దలూరు మండలం లోని అంబవరం , వెల్లుపల్లి గ్రామాల్లో సోమవారం మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుట" పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయధికారి మాట్లాడుతూ సంవత్సరం సంవత్సరం రైతులు ఎక్కువ గా పొగాకు పంట సాగుచేస్తున్నారు దాని వలన రానున్న కాలంలో రైతులు ,ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతారన్నారు. పొగాకు సాగుచేయడం వలన గాలి,వాతావరణం కలుషితం అవ్వడం,నీరు కలుషితం, భూమి ఆరోగ్యం దెబ్బతినడం, మానవళి ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు రావడం, జనాలు మత్తుకి బానిస అవ్వడం మొదలైన ఇబ్బందులు గురివుతాయని పేర్కొన్నారు పొగాకు పంటకు కూలీల ఖర్చులు ఎక్కువ మార్కెట్ ధరలు మారుతుండడం వలన ఒక్కోసారి రైతులు ఇబ్బందులు పడతారని రైతులకు తెలిపారు. ఈ ఇబ్బందులను రైతులు గుర్తించి రానున్న కాలంలో రైతులు పొగాకు సాగుచేయడం తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు శేఖర్, మొహమ్మద్ నూర్ మరియు రైతులు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చూపిన ఎన్ గాయత్రి







**ఒంగోలు ఎన్ పవర్ నవంబర్ 4**

నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎన్ గాయత్రి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజరాజేశ్వరి కుమార్తె రెండవ తేదీ నుండి నాలుగో తేదీ వరకు తెనాలిలో జరిగిన అండర్ 17 స్కూల్ వెయిట్ లిఫ్టింగ్ స్కూల్ కాంపిటీషన్లో 45 కేజీల బాడీ వెయిట్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.స్నాచ్ 25,క్లిన్,జర్క్ 34 కేజీల వెయిట్ లిఫ్టింగ్ లో మూడు స్థానాన్ని సంపాదించుకుంది.నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ సాయి తేజ, పీఈటి అనుదీప్ కుమార్,అధ్యాపకులు ఆమెను అభినందించారు.

# "పి.ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన" అనే పథకం పైఅవగాహన సదస్సు పాల్గొన్న ఎమ్మెల్యే




**కావలి :పెన్ పవర్ నవంబర్ 4**

పట్టణంలోని తుమ్మలపెంట రోడ్ లోని స్పందన ఫంక్షన్ హాల్ నందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పి.ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన "అనే పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులు పొందే ప్రయోజనాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అక్కడ పలు సోలార్ ఏజెన్సీ వారు ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రజలను విద్యుత్తు బిల్లుల భారీ నుండి విముక్తి కలిగించేందుకే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మనకి అందుబాటులో ఉన్న రామయపట్నంలో 24 కోట్ల రూపాయలతోటి సోలార్ ప్లాంట్ నిర్మిస్తున్నామని తెలిపారు. సోలార్ వినియోగించడం వల్ల ప్రమాదాలతో పాటు, కాలుష్యాన్ని నివారించవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ సోలార్ బిగించుకొని ఉచిత కరెంటును పొందడంతో పాటు మీరు నిలువ చేసుకున్న కరెంటును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ సోలార్ సిస్టం బిగించుకునేందుకు ప్రభుత్వం నుంచి 20 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. అంతేకాకుండా సోలార్ కొనుగోలుదారులకు బ్యాంకుల ద్వారా 80 శాతం రుణాలను మంజూరు చేస్తుందన్నారు. కావలి నియోజకవర్గ లోని ప్రజలందరూ కూడా ఉచితంగా విద్యుత్తును పొందాలనుకుంటే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు, పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్4**

గిద్దలూరు మండలం పొదలగుంటపల్లెలో అక్రమంగా మద్యం నిలువ ఉంచి అమ్ముతున్న చెరెడ్డి రమణారెడ్డి అనే వ్యక్తి పై గిద్దలూరుఅర్బన్ సీఐ సురేష్ సోమవారం దాడి నిర్వహించి అతని వద్ద నుండి 37 మద్యం బాటిల్స్ (180ఎం ఎల్) లను స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్ట్ చేశారు జరిగిందని ఇదిలా ఉండగా సాయంత్రం గిద్దలూరు పట్టణం లో ఆర్టీసీ బస్టాండ సమీపంలో ముఖేష్ హోటల్ అక్రమంగా విక్రయిస్తున్న మద్యం29 బాటిల్స్ను స్వాధీనం చేసుకొని పైడి వెంకటరమణ ను అరెస్టు చేశారు-అక్రమంగా మద్యం , ఇతర మాదకద్రవ్యాలు నిలువుంచి విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,బెల్టుషాపులు నిర్వహించిన చర్యలు తప్పవన్నారు, అక్రమ మద్యం నిలువలపై తమకు సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యన్గా ఉంచి విక్రయ దారులపై కఠిన చర్యలు సుకుంటామని సీఐ తెలిపారు

# బాల్య వివాహం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు -తహసిల్దార్ రమణారావు

**పెన్ పవర్ పామూరు నవంబర్ 4**




బాల్య వివాహాలు నిర్వహించిన అందుకు ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పు అని తహసిల్దార్ రమణారావు హెచ్చరించారు. సోమవారం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్ ఒ లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా సిడిపిఓ సరోజిని తహసిల్దార్ రమణ రావు, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ కరుణ కుమారి లు ప్రభుత్వం బాల్యవాహాలపై కఠిన చట్టాలు తీసుకొని వచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు .అమ్మాయి కనీస వయసు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని లేనిచో కఠిన నిబంధన ఉందని దానిని అతిక్రమించి తెలిసి తెలియని వయసులో పిల్లలకి వివాహాలు జరిపి వారి జీవితాలు నాశనం చేయవద్దని తల్లిదండ్రులని కోరారు. చిన్న వయసులో బాల్యవాహకులు జరపడం వల్ల ఆరోగ్యరీత్యా పుట్టే బిడ్డ ఎదుగుదల లేక ప్రాణాపాయస్థితికి చేరుకుంటారని వారు తెలిపారు. బాల్యవివాహ నిరోధక చట్టం 2006 11(1)సెక్షన్ ప్రకారం 2 సంవచ్చరాల వరకు కటిన కారాగార శిక్ష మరియు ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించవచ్చు.మండలంలో ఎక్కడైనా బాల్యవాహాలో నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వస్తే పోలీసులకి గాని ,ఐసిడిఎస్ వారికి గాని, స్వచ్ఛంద సంస్థలకు గాని, 1098 హెల్ప్ లైన్ కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు గోళ్ల పద్మజ,పార్వతి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదవిద్యార్థినికి అండగా నిలిచిన జనసైనికులు



**పలమనేరు నవంబరు 04,(పెన్ పవర్)**

పేదవిద్యార్థినికి అండగా నిలిచిన జనసైనికులు నిలిచిన సంఘటన గంగవరం మండలంలో సోమవారం చోటుచేసుకుంది. జనసేన పార్టీ అధ్యక్షురాలు మంజుల చంద్ర ఆధ్వర్యంలో పత్తికొండ పంచాయతీ అటుకురాళ్లపల్లి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త, ఎన్ఆర్ఐ కిషోర్ దాతృతంతో పేద విద్యార్థిని చదువుకు పూర్తి బాధ్యత వహించారు. ఓవిద్యార్థిని కళాశాల ఫీజు కట్టలేక రెండు నెలలుగా కళాశాలకు వెళ్లకుండా ఉన్న విషయం గంగవరం మండలం జనసేన అధ్యక్షురాలు మంజులచంద్ర దృష్టికి రావడంతో ఎన్నారై కిషోర్ మరియు రాజా లు కలిసి ఆవిద్యార్థినికి సంబంధించిన కళాశాల ఫీజు పూర్తిగా భరించి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయుడుతో మాట్లాడి తిరిగి కాలేజీలో చేర్పించి ఫీజు చెల్లించడం జరిగింది.పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని విద్య విలువ తెలిసిన ఎన్నారై కిషోర్ ,రాజా , మంజులచంద్ర మరియు గంగవరం మండల జనసేన పార్టీకి,విద్యార్థి తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, భార్గవ్,శ్రీధర్,చంద్ర, కవిశ్వర్, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి యే లక్ష్యంగా, అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

## చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య



**చీరాల, నవంబర్ 04,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా, తన పూర్తి సహాయ సహకారాలు అధికారులకు ఉంటాయని, అలాగే అధికారులు సైతం, చిత్తశుద్ధితో నియోజకవర్గ అభివృ ద్ధియే లక్ష్యంగా, కృషి చేయాలని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొం డయ్య (ఎం.ఎం.కొం డయ్య)స్పష్టం చేశారు. చీరాల క్యాంపు కార్యా లయంలో,చీరాల శాసనసభ్యు లు మద్దులూరి మాలకొండ య్య, చీరాల నియోజకవర్గ పరిధిలోని, చీరాల, వేటపాలెం మండలాల, ఆయా శాఖల అధి కారులతో, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమా లు, భవిష్యత్ లో చేపట్టనున్న, అభివృద్ధి పనుల కార్యాచరణ ప్రణాళికపైసమీక్షించారు.సమా వేశంలో చీరాల మున్సిపల్ కమిషనర్, చీరాల వేటపాలెం ఎమ్మార్వోలు, ఎండిఓ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్ట పగలే వెలుగుతున్న వీధి లైట్లు

**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 4**

మండలంలోని పలు గ్రామాల్లో పగలు రాత్రి తేడా లేకుండా విధి లైట్లు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి.వాగుమడుగు,మర్రిపాలెం,నాగిరెడ్డిపల్లి మరియు పలు గ్రామాలలో పంచాయతీ అధికారుల పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృధా అవుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో విధి లైట్లు నిరంతరం వెలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# నేడు వైసీపీ సమీక్ష సమావేశం

**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 4**

నేడు 10 గంటలకు ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లో ప్రకాశం జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వర రావు ఒంగోలు పార్లమెంట్ ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రకాశం జిల్లా లోని నియోజకవర్గ ఇన్చార్జి లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా కమిటీ ,అనుబంధ సంఘాల నిర్మాణం గురించి చర్చించబడుతుందని,అన్ని నియోజకవర్గ ఇన్చార్జి లు కార్యక్రమానికి రావాలని తెలిపారు.

# రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలు తొలగించిన టీడీపీ నాయకులు మంజునాథ్!




**పలమనేరు నవంబరు 04,(పెన్ పవర్):**

పలమనేరు నియోజకవర్గ పరిధి పెద్దపంజాని మండలం ముత్తుకూరు పంచాయతీ నందు ముత్తుకూరు క్రాస్ నుండి ముత్తుకూరుకు పోవు రోడ్డు నందు రోడ్డుకు పక్కన పిచ్చి మొక్కలు ఎక్కువగా మొలవడంతో ఆ మొక్కలు రోడ్డును కప్పుకుపోయి రోడ్డు కనపడకుండా ఉన్నందువలన ప్రమాదాలు జరిగాయి.ఈ విషయాన్ని గమనించిన ముత్తుకూరు టిడిపి నాయకులు మంజునాథ్ మరియు కొంతమంది కార్యకర్తలు అక్కడికి చేరుకొని ఆపిచ్చి మొక్కలను సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో పిచ్చి తొలగించారు. సోమవారం స్వచ్ఛందంగా ముత్తుకూరు టిడిపి నాయకులు సహాయంతో తొలగించడం జరిగినది.దీంతో ఇది గమనించిన స్థానికులు సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా,పిచ్చి మొక్కలు తొలగించడానికి తమ సొంత సొమ్మును వినియోగించిన టీడీపీ నాయకులను,కార్యకర్తలను గ్రామస్తులు అభినందించారు.

# ఛాంపియన్ షిప్ పోటీలలో ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ప్రతిభ..




చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 04:

విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈనెల 3 వ తేదీన 23వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో ఆర్ వి ఎస్ సి వి ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి వి హేమంత్ మొదటి బహుమతి మరియు సిహెచ్ జ్ఞానలక్ష్మి రెండవ బహుమతి సాధించినారు.కావున ఈరోజు జరిగిన అభినందన సభలో చిలకలూరిపేట విద్యా సంఘం ప్రెసిడెంట్ తేళ్ళ సుబ్బారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్ మరియు ప్రిన్సిపాల్ షేక్ గౌశల్ అజం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువులలోనే కాకుండా క్రీడలలో కూడా తమ విద్యార్థులు విజయాలు సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.

# వాల్మీకులపై అగ్రకుల వ్యక్తి దౌర్జన్యం

**పలమనేరు నవంబరు 04,(పెన్ పవర్):**

పలమనేరునియోజకవర్గము గంగవరం మండల కేంద్రం పరిధిలోని మోతుకుపల్లె నందు సోమవారం వాల్మీకుల ఆధ్వర్యంలోని వ్యవసాయ భూముల నందు దౌర్జన్యంగా ప్రవేశించడమే కాకుండా జేసీబీలతో అక్రమంగా మట్టిని త్రవ్వి తరలిస్తున్న అగ్రకుల వ్యక్తి తిమ్మారెడ్డిని అడ్డుకున్న వాల్మీకులపై కులం పేరుతో దుర్భాషలాడుతూ మహిళలపై సైతం దౌర్జన్యానికి పాల్పడ్డాడు. దీనిపై గంగవరం పోలీసుస్టేషన్ నందు భాదితులు పిర్యాదు చేసినట్లు వాల్మీకులు తెలిపారు.తమపై అనవసరంగా దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తిని విచారించి తమకు న్యాయం చేయాలని పలువురు గ్రామస్తులు కోరారు.

# శ్రీ వల్లి భుజంగేశ్వరి దేవస్థానం నందు కార్తీక మాస పూజలు







**పెన్ పవర్ పామూరు నవంబర్ 04**

పట్టణంలోని శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి ఆలయంలో మొదటి కార్తీక సోమవారం ఆలయంలో భక్తుల తో కితకితలాడింది . మహిళలు అధిక సంఖ్యలో ఆలయం చేరుకొని శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి ని దర్శించుకుని . పాలు నెయ్యితో స్వామివారిని అభిషేకాలు నిర్వహించినారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కార్తీకదీపం వెలిగించి పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి వేదమంత్రాలతో కార్తీక దీపాలు వెలిగించే భక్తులకు ముందస్తుగా ఆలయ సిబ్బంది భక్తులకు కార్తీక మాసం విశిష్టత గురించి భక్తులకు తెలియజేశారు. ఇటువంటి ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నందుకు ఆలయ సిబ్బందికి భక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలి.



**పుల్లలచెరువు పెన్ పవర్ నవంబర్ 4**

ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు 20 వేలు రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తామని ఇచ్చిన హామీనీ అమలు చేయలనీ పుల్లలచెరువు తహసిల్దార్ మహమ్మద్ నయూమ్ కు వినతి పత్రం అందజేశారు.ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని మండల సిపిఐ కార్యదర్శి జీవి గురునాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల తాసిల్దార్ మహమ్మద్ నయుమ్ కీ వినతిపత్రం అందజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం పై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత మండలంలో ఇతర జిల్లాలో ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న వంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమాకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరారు.రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటి అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పరిశ్రమలకు రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములు తిరిగి రైతాంగానికి అప్పగించాలని 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు ప్రజా ప్రతినిధులు రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు రంగం కాకుండా నిలువరించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు,కార్యక్రమంలో రైతు నాయకులు రైతు నాయకులు జానకి రఘు,కోట్ల రమణారెడ్డి, సిపిఐ మండల మండల కార్యదర్శి గుంటూరు శ్రీనివాస చారి,గంగవరం పుల్ల చెరువు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దూర విద్యా ద్వారా డిగ్రీ పొందిన అభ్యర్థులు కూడా పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోండి...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 04**

దూర విద్యా విధానం ద్వారా డిగ్రీ పొందిన అభ్యర్థులు కూడా పట్టభద్రుల నియోజకవర్గం కింద పేరు నమోదు చేసుకోవడానికి గడువు ఈనెల ఆరవ తేదీ వరకే ఉందని, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఉపాధ్యాయులు మరియు అధ్యాపకుల ఫోరం వ్యవస్థాపకులు షేక్.జాఫర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రవేట్ పాఠశాల నందు పట్టభద్రుల అభ్యర్థులను ఉద్దేశించి అన్నారు. శాసనమండలి ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లుగా ఇప్పటివరకు సుమారుగా 1.70 మంది నమోదు చేసుకోవటం జరగగా, గత మండలి(2018) ఎన్నికల సమయంలో 2.48 లక్షల మంది ఓటర్లు నమోదు చేసుకున్నారని అన్నారు. ఇంకా 77 వేల మందికి పైగా ఓటుకు దూరంగా ఉన్నారని, పట్టబద్రులు మేల్కోవాలని అన్నారు. జాబితాలో పేరు ఉంటేనే వచ్చే మండలి ఎన్నికల్లో ఓటు వేయడానికి అవకాశం ఉంటుందని, అన్నారు. అలాగే ప్రైవేటు- ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా రోటరీ సామాజిక సేవలు ప్రశంసనీయం

## ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు

**చీరాల, నవంబర్ 04,పెన్ పవర్**

ప్రపంచ వ్యాప్తంగా పోలియో ని పారద్రోలడమే కాకుండా, నిరంతరం రోటరీ కొనసాగిస్తున్న, సామాజిక సేవలు ప్రశంసనీయమని, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఇన్నర్ వీల్ క్లబ్ లు చీరాల,పరిసర ప్రాంతాలలో,నిత్యం అందజేస్తు న్న సామాజిక సేవలే, నిదర్శన మని, ఆర్.డి.ఓ. చంద్ర శేఖర్ నాయుడు అన్నారు. రోటరీ సామాజిక భవనం నందు, చీరాల రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో, వారం రోజుల పాటు, వరుసగా కనుల పండువగా జరిగిన, యువజన వారోత్సవాలలో విజేతలైన బాల,బాలికలకు, ముఖ్య అతిథిగా విచ్చేసిన చీరాల ఆర్.డి.ఓ.టి. చంద్రశే ఖర్ నాయుడు, విశిష్ఠ అతిథు లుగా విచ్చేసిన రోటరీ అసి స్టెంట్ గవర్నర్ టి.రమేష్ చంద్ర, గౌతమి విద్యా సంస్థల చైర్మన్ ముట్టె.చినవెంకటేశ్వర్లు (యం. వి.సార్)ల చేతులమీదుగా, మె మెంటోలు,ప్రశంసాపత్రాలు అం దజేశారు.వారు మాట్లాడుతూ, రోటరీ ప్రపంచవ్యాప్తంగా, 200 దేశాలలో వున్న సంస్థ, 32 వేల క్లబ్ లతో, పదమూడు లక్షల మంది సభ్యులతో విరాజిల్లు తూ, పోలియో మహమ్మారిని, భూమి మీద నుండి పారద్రోలిన ఏకైక సంస్థ రోటరీ అని,నిత్యం అనేక సేవా కార్యక్రమాలు చే స్తూ, ప్రజల మన్ననలను పొం దుతుందని, రోటరీ కి ఏ సహా యం కావాలన్నా ఎల్లవేళలా, సిద్ధంగా వుంటామని తెలియ జేసారు.రాబోయే సంవత్సరం, ఇండోర్ గేమ్స్ మాత్రమే కాకుం డా, అవుట్ డోర్ గేమ్స్ అయి న వాలీబాల్, పుట్ బాల్, ఖో ఖో వంటి క్రీడా పోటీలను కూ డా నిర్వహించాలని సూచించా రు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు,నక్కల సురేష్ బాబు, చైర్మన్ వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామ కృష్ణ, బి.హేమంత్ కుమార్,జి. వై.ప్రసాద్, చీరాల కృష్ణమూర్తి, ఎస్.వి.స్వామి, శీరాం రమేష్, టి.లక్ష్మి ప్రతాప్, గుర్రం రాఘవ రావు, డి.వి.సురేష్, డా.బాబూ రావు, ఎం.శ్రీనివాసరావు, రామారావు, లక్ష్మి, భాను, రమా, సుభాషిణి, విద్యార్థులు, ఉపా ధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.




# కార్మిక నాయకులు వై మస్తానప్ప సంతాప సభ



**గాజువాక పెన్ పవర్, నవంబర్ 04**

వై ఎస్ ఆర్ టీ యూ సి ఉప ప్రధాన కార్యదర్శి మార్టిపూడి పరదేశి ఆధ్వర్యంలో వై మస్తానప్ప మృతి పట్ల కార్మిక సంఘ నాయకులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

విశాఖ ఉక్కు వై ఎస్ ఆర్ టీ యూ సి ప్రధాన కార్యదర్శి, విశాఖ ఉక్కు పోరాట కమిటీ నాయకుడు మస్తానప్ప ఐ ఎన్ టి సి వర్కింగ్ ప్రెసిడెంట్ గా, వై ఎస్ ఆర్ టీ యూ సి ఉత్తరాంధ్ర మూడు జిల్లాల కన్వీనర్ గా, విశాఖ ఉక్కు కర్మాగారంలో దాదాపు 37 సంవత్సరాలు కార్మిక వర్గానికి, కార్మికుల అభివృద్ధికి, సంక్షేమానికి విశేషమైన కృషి చేశారని, నిగర్విగా నిరాడంబరుడుగా, అనునిత్యం కార్మికులకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ఇటు కార్మిక మరియు రాజకీయ నాయకుడిగా విశాఖ ఉక్కు చరిత్రలో తనకంటూ ఒక పేజీని లిఖించారని, మస్తానప్ప ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని కార్మిక సంఘ నాయకులు తెలిపారు .

ఈ కార్యక్రమంలో అనిపెద్ది మహేష్ రావు, నీరుకొండ రామచంద్ర రావు, యు రామస్వామి, జి వి రమణారెడ్డి, బయ్య మల్లయ్య, వర్షాల శ్రీనివాసరావు, గణపతి రెడ్డి, గోందేశీ రమణారెడ్డి, ఎల్ వి రామయ్య , వై టీ దాస్ , ఎస్ సత్యనారాయణ, మొల్లి ఈశ్వరరావు, రామ్ కుమార్, డి వి రమణారెడ్డి, పిట్టారెడ్డి, కరి దాలినాయుడు, ఎన్నేటి రమణ, దరికి రవి, డి పుల్లారావు, జనార్దన్ రావు, శశిభూషణ్ రావు, విజయ్ కుమార్, చంద్రశేఖర్ శకునాల, కోటేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుదాం

- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



**విశాఖ తూర్పు, పెన్ పవర్ నవంబరు 4:**కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చి దిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## జలధారకు వచ్చే భక్తులకు టోల్ గేట్ మినహాయింపు కల్పించాలి

- టోల్ గేట్ బలవంతపు వసూళ్లపై స్థానికులు ఆగ్రహం
- టోల్ గేట్ వసూళ్లకు తగ్గట్టు పార్కింగ్ సదుపాయం లేదని వాహనదారుల ఆవేదన






**విశాఖ ఉత్తరం/మాధవధార, పెన్ పవర్ నవంబర్ 04:** కార్తీకమాసం మాధవదారలో ఉన్న జలధారకు వచ్చే భక్తులకు టోల్ గేటు ఉపశమనం కల్పించాలని స్థానికులు,భక్తులు,మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయ్యప్ప స్వామి భక్తులు,మహిళలు మాధవదారలో ఉన్నటువంటి జలధారకు విచ్చేసి పవిత్ర స్నానాలు చేస్తుంటారు.మాధవదార వద్ద ప్రధానంగా మాధవస్వామి,వేణుగోపాలస్వామి,శివాలయం నకు భక్తులు కార్తీక,మాఘ మాసంలో విచ్చేస్తూ ఉంటారు. ముఖ్యంగా నిత్యం ప్రవహిస్తూ ఉండే జలధారకు మాలధారణ ధరించిన భక్తులు,మహిళలు వస్తూ ఉంటారు. అంతేకాకుండా మాధవదారలో ఉన్న స్మశాన వాటికకు కూడా కర్మలు నిర్వహించేందుకు వస్తూ ఉంటారు.అటువంటి వారి దగ్గర టోల్ గేట్ నిర్వహకులు బలవంతంగా టోల్ వసూలు చేస్తున్నారు. డబ్బు కడితే పైకి వాహనంతో వెళ్ళండి లేకుంటే నడుచుకొని వెళ్లండి అని బదులిస్తున్నారు.సింహాచలం దేవస్థానం వంటి దేవాలయంలో కూడా స్థానికులకు టోల్ గేట్ మినహాయింపు ఉంటుంది కానీ,మాధవదారలో ఉన్న స్థానికులకు టోల్ గేట్ మినహాయింపు ఉండదు అని నిర్వాహకులు తేల్చి చెబుతున్నారు. కనీసం బలవంతపు వసూలుకు తగ్గట్టు కొండపైన పార్కింగ్ సదుపాయం కూడా లేదు.అదేంటని స్థానికులు ప్రశ్నిస్తే పార్కింగ్ సదుపాయం మాకు సంబంధం లేని విషయం అని, మేము కేవలం టోల్ గేట్ రుసుము వసూలు మాత్రమే చేస్తామని బదిలిస్తున్నారు.కొండపైన పార్కింగ్ కి సరైన రోడ్డు లేక రాళ్లు రువ్విన రోడ్డుపై పార్కింగ్ చేయడం వల్ల వాహనాలు జారిపడి మరమ్మత్తులకు గురి అవుతున్నాయి.జలధార వద్ద స్నానం చేసేటందుకు నాచు పట్టి ఉండడంతో భక్తులు జారి పడుతున్నారు. జలధార వద్ద స్నానమాచరించే మహిళలకు స్నానపు గదులు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు.కావున సింహాచల దేవస్థానం అధికారులు తక్షణమే పర్యటన చేసి స్థానికులకు,భక్తులకు కార్తీక,మాఘ మాసంలో టోల్ వసూలు నిలిపివేయాలని, జలదార వద్ద కనీస ఏర్పాట్లు కల్పించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అమర్నాథ్ తస్మాత్ జాగ్రత్త



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ నవంబర్ 4:**సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన పై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాటలను ఖండిస్తూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడారు.

సచివాలయంలో ఐటీ మంత్రి ఛాంబర్ లో నీరు కారుతుందని చెబుతున్న మాజీ మంత్రి ఎందుకు బాగుచేసుకోలేకపోయారు.

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రులు సచివాలయంకు వెళ్ళారా..! అని ప్రశ్నించారు. స్టార్ హోటల్స్ లో సమావేశాలు నిర్వహించి, ప్రజా ధనాన్ని వైసీపీ మంత్రులు వృధా చేశారు. ప్రజా ధనాన్ని ఖర్చు చేసి ఋషికొండ లో ఆ భవనాలు ఎందుకు కట్టారో ఎవరికి అర్థం కావడం లేదు.చంద్రబాబు ప్రజలు కోసం కట్టిన ప్రజా వేదికను జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చేశారు. జగన్ 11 లక్షల కోట్లు అప్పులు చేశారు.

అమర్నాథ్ మంత్రి గా ఉండి ఎన్ని పరిశ్రమలు తెచ్చారు, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో..? చెప్పాలని డిమాండ్ చేశారు

విజయసాయిరెడ్డి ని వేసుకొని మరల ఉత్తరాంధ్ర లో పెత్తనం చేలాయించాలని చూస్తున్నారు. వైసీపీ ని వదిలి అనేక మంది బయటకు వస్తున్నారు. అమర్నాథ్ కు రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడు.

అమర్నాథ్ మంత్రిగా ఉన్న సమయంలో ఎంత దోచుకున్నారో అందరికి తెలుసు. మాజీ మంత్రి అమర్నాథ్ కు బెంగుళూరులో ఉన్న భవనాలు ద్వారా నెలకు కోటి రూపాయిలు అద్దె రూపంలో వస్తుంది అని చెప్పారు. అమర్నాథ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారు తస్మాత్ జాగ్రత్త అని అన్నారు

రాష్ట్ర ప్రజలు వైసీపీ ని 11 సీట్లుకె పరిమితం చేసిన నాయకులకు బుద్ధి రావడం లేదు అని ఎద్దేవా చేశారు

జగన్ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయం లో అనేక దొంగ జీఓ లు ఇచ్చారు వాటన్నిటినీ సీఎం చంద్రబాబు బయటకు తీస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ని విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టీల్ ప్లాంట్ కోసం ఏమి చేశారు. విశాఖ ఉక్కు కోసం ఒక్కసారి అయిన కేంద్రం తో మాట్లాడారా అని ప్రశ్నించారు

రైల్వే జోన్ కు భూమి ఇస్తే ఎందుకు కార్యాలయానికి శంకుస్థాపన చేయించలేకపోయారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ సమస్య పరిష్కారం చేయాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు అని ఉద్ఘాటించారు

ఒకటివ తేదీకి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాము.

మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ ని వీడడానికి సిద్ధంగా ఉన్నారు ఆఖరికి ఆ పార్టీ లో జగన్ ఒక్కడే మిగిలిపోతాడు అని పేర్కొన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు గొలగాని వీరా రావు, వురుకూటి నారాయణ పాల్గొన్నారు.

## మహాధర్నాను జయప్రదం చేయండి



**విశాఖ దక్షిణం పెన్ పవర్ నవంబర్ 4:**విశాఖ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జగదాంబ ఆఫీస్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను సాలిగ్రాంపురంలో 1984వ సంవత్సరంలో 150 పడకల సామర్థ్యంతో నిర్మించారు. పోర్టు అండ్ డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్‌డి క్యాజువల్ కార్మికులకు మరియు సిఐఎస్‌ఎఫ్ ఉద్యోగులు వారి వారి కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి 40వేల మందికి సేవలందిస్తున్నది. అటువంటి మన పోర్టు హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో “మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్”గా 300పడకల నిర్మాణం కొరకు ప్రైవేట్‌వారికి ఇచ్చుటకు పోర్టులో వున్న యూనియన్స్ అన్నీ వ్యతిరేకించినా కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం ఏకపక్షంగా నవంబరు 8న టెండరు ఓపెన్ చేస్తున్నారు. ఈ చర్య 40 వేల మంది ఆరోగ్య భద్రతను ప్రైవేట్ చేతుల్లో పెట్టడమే. ఇదే జరిగితే ప్రైవేట్ యాజమాన్యం దయాదాక్షిన్యాలపై ఆధారపడాల్సి వస్తుంది. నవంబర్ 8వ తేదీన ఉదయం 10 గంటలకు పోర్టు ఎటిబి వద్ద జరిగబోయే మహాధర్నాలో పెద్ద ఎత్తున పోర్ట్ అండ్ డాక్ ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు, క్యాజువల్ వర్కర్లు, పూల్ కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

పోర్టుల్లో పిపిపి/బిఓటి విధానాలు విఫలమయ్యాయని గతంలో స్వయంగా ‘కాగ్’ (కంప్ట్రోలర్ %ఉ%ఆడిటర్ జనరల్) మొట్టికాయలు వేసిన సంగతి విధితమే. గతంలో కార్మిక సంక్షేమ కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్, కళావాణి ఆడిటోరియం నిర్మిస్తే అది ప్రైవేటుపరం చేయడంతో కార్మికులు వాటి ప్రయోజనాలకు దూరమయ్యారు. పై అనుభవాల దృష్ట్యా ఒకసారి ప్రైవేట్‌చేతుల్లోకి వెళితే తిరిగి పోర్టు చేతుల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇప్పుడు హాస్పిటల్‌కి కూడా అదే గతి పడుతుంది. పోర్టు అండ్ డాక్ కార్మికులు పెన్షనర్లు, పూల్ మరియు కాజువల్ కార్మిక కుటుంబాలు వైద్యానికి దూరమవుతారు. ప్రారంభంలో బ్రహ్మాండంగా వుంటుందని భ్రమలు కల్పిస్తారు. తరువాత కాలంలో ఇది ఒప్పందంలో లేదు, అది ఒప్పందంలో లేదు, ధరల పెరిగాయి, ఇది వర్తించదు అది వర్తించదు, మీరు డబ్బులు చెల్లిస్తే గాని కుదరదని కరాఖండిగా చెబుతారు. మనపై అదనంగా మోయలేని భారం పడుతుంది. ఆరోగ్యం కోసం ఆస్తులను అమ్ముకోవాల్సి వస్తుంది. మనం నష్టపోకుండా ఇప్పుడే అడ్డుకోవాలి. మనం ఐక్యంగా పోరాడితే విజయం మనదే.

ఉద్యోగులు మరియు కార్మికులు పొందే వైద్యాన్ని కూడా లాభనష్టాలు బేరీజు వేయడం దుర్మార్గం. ‘మెరుగైన వైద్యం అందించడం యాజమాన్యం బాధ్యత-పొందడం ఉద్యోగ, కార్మికుల హక్కు’. పోర్టు హాస్పిటల్ విషయమై ఏద్కెనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని ఫెడరేషన్ల అభిప్రాయాలు తీసుకొని ముందుకు వెళ్తామని గతంలో హామీ ఇచ్చిన విపీఏ మాట తప్పింది. పోర్టులోనున్న కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోర్టు హాస్పటల్‌ను ప్రైవేటీకరించొద్దని స్పష్టంగా చెప్పాయి. ఏపీ హైకోర్టు కూడా హాస్పిటల్ విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలను తీసుకోవాలని చెప్పింది. కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా గోల్డెన్ జూబ్లీ హాస్పటల్ ప్రైవేటుకు ఇవ్వడానికి యాజమాన్యం మరియు ప్రభుత్వం ముందుకెళ్లడం చూస్తే ఎంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తోంది. ఒక ప్రైవేటు వ్యక్తి లాభం కోసం ఆలోచిస్తారు తప్ప సేవ చేయాలని ఆలోచన వుండదు.

అందువలన, ఉద్యోగ, కార్మిక, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో ప్రైవేటు వారికివ్వరాదని, దానికి బదులుగా నిరంతరం లాభాలతో నడుస్తున్న విశాఖ పోర్టు సొంత నిధులతోనే పోర్టు ఆసుపత్రిని మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్ మిషనరీలను, స్పెషలైజ్డ్ స్టాఫ్‌ను, నాణ్యమైన మందులను పోర్టు సొంత నిధులతోనే అభివృద్ధి చేసే చర్యలను చేపట్టాలి.

ఏఐటీయూసీ నాయకులు రమణ బాబు, హెచ్ఎంఎస్ నాయకులు కె.మంగయ్య నాయడు, సిఐటియు నాయకులు బి.జగన్, కె.సత్యనారయణ, బి.లక్ష్మణరావు, జె.సత్యనారయణ,వి రామలింగేశ్వర రావు,

సి ఎఫ్ టి యు ఐ నాయకులు క్రీష్ణ మూర్తి, ఐ ఎన్ టి యు సి నాయకులు జి.చందు, బి ఎం ఎస్ నాయకులు బి. రవి, ఫెన్షన్స్ సంఘం నాయకులు బి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శివునికి మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు





**విశాఖ తూర్పు, పెన్ పవర్ నవంబర్ 4:** కార్తీక్ మాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. సోమవారం మేయర్ దంపతులు పెదగదిలి శివాలయం వీధి శ్రీ అన్నపూర్ణ సాహితి కాశీ విశ్వేశ్వర ఆలయం లో తొలి కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ కార్తీక మాసంలో శివారాధన చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని, ఈ మాసం హరిహరులకు ఎంతో ప్రీతికరమైన మాసమని , ఈ మాసంలో దీపారాధన చేయడం వలన స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని తెలిపారు. అంతేకాకుండా విశాఖ నగర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే విశాఖ నగరాభివృద్ధి జరిగే విధంగా చూడాలని కాశీ విశ్వేశ్వర స్వామిని వేడుకున్నట్లు మేయర్ దంపతులు తెలిపారు.

## 65వ వార్డులో సంజీవి కాలని శ్రీ శివ కేశవ సన్నిధి. శ్రీ భద్రావతి. భావన. ఋషి దేవాలయం. కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన



**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 04:**65వ వార్డు సంజీవి కోలని శ్రీ శివ కేశవ సన్నిధి. శ్రీ భద్రావతి. భావన. ఋషి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా అన్నసమ ఆరాధన కార్యక్రమం జరిగినది దీనికి ముఖ్య అతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా శివుని దర్శించుకుని రుద్రాభిషేకం లో పాల్గొని పూజలు జరిపించి అనంతరం అన్నసమ ఆరాధన కార్యక్రమం ప్రారంభించారు వంశి రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్తీకమాసంలో అన్న సమారాధన కార్యక్రమం ఈ శివాలయంలో జరిపించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అలాగే ఈ కార్తీకమాసంలో ఉసురు చెట్టు కింద కూర్చొని వనభోజనం చేయడం ఎంతో మంచిది ఈ కార్తీకమాసంలో దేవుని ప్రసాదం తినడం ఎంతో మంచిది ఆ శివుని ఆశీస్సులు ఈ ఆలయం కమిటీ పెద్దలు పైన ఈ గ్రామ ప్రజలు అందరి పైన ఈ అన్న సంతర్పణ లో పాల్గొన్న భక్తులు పైన ఆ శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ శివుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ పెద్దలు. గ్రామ పెద్దలు. మహిళలు. యువత ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు.







**పరవాడ (పెన్ పవర్) నవంబర్ 4:** కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయాలకు చేరుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కార్తీక శోభను సంతరించుకొని శివాలయాలను నిర్వాహకులు అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరవాడ స్వయంభూ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు, టిడిపి నాయకులు పైల రామచంద్రరావు,తదితర నాయకులు కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తాడి ఉమా నీలకంఠేశ్వర స్వామి, భరణికం శివాలయాలకు భక్తులు పోటెత్తారు. అన్ని శివాలయాల వద్ద దాతలు ఉచిత ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.